REGD. No. MBL 10 ESTD: 1930 7-12-1990 శుక్రవారం రు. 1.50 ల

జమీన్ రైతు

సంపుటి: 61 సంచిక 49 స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు. మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి సంపాదకుడు : నెల్లూరు డోలేంద్రప్రసాద్

చెన్నా భజనబృందాల స్వంతడబ్బా మోత - అసమ్మతీయుల ఆరోపణల ఆగంతో....

కాంగ్రెస్ పార్టీ గబ్బుపట్టిపోతూంది!

ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నా రెడ్డి, ఆయన రెండవకుమారుడు "సూపర్ చీఫ్ మినిస్టర్" శశిధర్ రెడ్డి భజనబృందాలు ఒకవైపు- అసమ్మతి వర్గాలు మరొకవైపు మోహరించి ప్రజలకు 'ఏవగింపు' కలిగేవిధంగా పరస్పరారోపణలు చేసుకుంటున్నా అధిష్టానవర్గం పెదవి విప్పకపోవడంవల్ల కాంగ్రెస్‌కు జరుగుతున్న నష్టం అంతా ఇంతా అనిచెప్పలేం. చెన్నారెడ్డి పాలనపట్ల పార్టీలోను ప్రజల్లోను తీవ్రవ్యతిరేకత వ్యక్తమైనదృష్ట్యా రాష్ట్రంలో 'నాయకత్వం మార్పు' తప్పదన్న సంగతిని గ్రహించికూడా అధిష్టానవర్గం ఇదాఎందుకు మౌనంగావుంటున్నదో ఎవరికీ అంతుబట్టకుండాలేదు. ఒకవేళ చెన్నారెడ్డినే మరికొంతకాలం కొనసాగించాలనుకున్నపక్షంలో ఆవిషయాన్ని తెగేసిచెప్పి, తాత్కాలికంగానైనా అసమ్మతి నోరు మూయించవచ్చు లేదా నాయకత్వం మార్చదలచినందుకు అసమ్మతీయులకు గ్రీన్ సిగ్నల్ ఇస్తే సరి. ప్రజాస్వామ్య పద్ధతిలో లాగం కార్యాన్ని వాళ్ళే నెరవేర్చుకుంటారు. దీనివల్ల అధిష్టానవర్గానికికూడా చెడ్డపేరురాదు. ఈ రెండుపద్ధతులూ కాకుండా అధిష్టానవర్గం అటు చెన్నారు- ఇటు అసమ్మతిని ఎపేక్షిస్తూ ప్రేక్షకులాలిలా వ్యవహరించడ వల్ల పార్టీ పతనంజాడిన పడుతోంది. దీనివల్ల జరిగే నష్టం ఇప్పుడు తెలియకపోవచ్చు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం ఆ నష్టం కొట్టొచ్చినట్లు కనబడే పరిమాణంవుంది.

అధిష్టానవర్గం మేలుకోకుంటే ఎన్నికల్లో పార్టీగతి అధోగతే!

మంత్రివర్గంలోవున్న నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి బహిరంగంగా ముఖ్యమంత్రిపై, ఆయన రెండవ కుమారుడిపై అధిష్టానవర్గానికి 21 ఆరోపణలతో ఒక నోట్ సమర్పించాడు. ఆ తర్వాత శశిధర్ రెడ్డి తన ప్రాణానికే ముప్పుకలిగిస్తున్నాడని శీనయ్య బజారుకెక్కాడు. ఈ ముచ్చట జరిగిన మూడవరోజునే ఒక ఆగంతకుడు పోలీసులకు ఫోన్‌చేసి శీనయ్య ప్రాణాలకు ముప్పుకలిగించే కుట్రదారులూ ఆధారాలు తనవద్ద వున్నాయని, 50 వేల రూపాయలిస్తే వాటిని అందజేస్తానని చెప్పాడట. ఈ విషయం తెలిసిన చెన్నారెడ్డి హడావుడిగా పోలీస్ అధికారులను పిలిపించి, శీనయ్యకు ఈ బెదిరింపు సంగతి చెప్పమన్నారట. లేకపోతే ఈ కుట్ర తానే చేయించినట్లు శీనయ్య ప్రచారం చేస్తాడని చెన్నారెడ్డి భావించివుండవచ్చు. తీరా చూస్తే నక్సలైటు పేరుతో బెదరించిన బెదిరింపు 'నకిలీ' అని తేలిపోయింది. కేవలం డబ్బుకోసమే ఆపని చేసినట్లు ఒప్పుకోవడంతో ఆ కథ అంతటితో సుఖాంతమైంది. ఈ సంఘటన తర్వాత మరో రెండురోజులకు శీనయ్య స్వయంగా ముఖ్యమంత్రికి ఉత్తరం వ్రాస్తూ, చెన్నా ఏకపక్ష విధానాలను తీవ్రంగా దుయ్యబట్టారు. ఎప్పటిమాదిరిగానే తనదైన స్వంతబాణీలో ఆ ఉత్తరంపూర్తిపాఠాన్ని శీనయ్య పత్రికలకు 'లీక్' చేశారుకూడా. ఒక క్యాబినెట్ మంత్రిహోదాలో ఈ విధంగా వ్యవహరించడం ఎంతవరకుభావ్యం అన్నసంగతిని పక్కనపెడితే 'శీనయ్య క్రమశిక్షణ ఉల్లంఘనపై చెన్నారెడ్డి ఒక సుదీర్ఘమైననోట్‌ను అధిష్టానవర్గానికి సమర్పించినట్లు వినికిడి. దీనితోబాటు మర్రి శశిధర్ రెడ్డి అనుయాయులు కూడా శీనయ్యపైన, ఆయన పెద్ద

—కొరవ 10 వ పేజీలో

150 మీటర్ల రోడ్డుకు 3 లక్షలు: కట్టిన కల్వర్ట్ రెండు నెలల్లో కూలిపోయింది!

ఇటువంటి ప్రభుత్వోద్యోగులను పబ్లిక్ గా ఉరితీసినా పాపంలేదు!

ప్రతిచంద్రకు చిరుతలో రేకట్ట మన్న అధికార్ల్లిపనితనంలో నిగ్రమింగుడు కార్యక్రమం అన్నడే మెదక్లై పోయు వట్టుంది. గూడూరు మునిసిపాలిటీలో ఒక రోడ్డుకు ఆకాశిరంగు సిమ్మెంట్ 3 లక్షలు వచ్చికేక్ వేశారు. తీరాచూస్తే ఆ రోడ్డు పొడవు కేవలం 150 మీటర్లు మాత్రే. పూర్తిగా వర్షాంగు దూరంటూరాలేని పొడ్డి రోడ్డు అది. ఆ కంటాక్టరుకోగాని, లోకాకు వచ్చిన 18 లక్షలను అర్థక్క్నే గుటకాయ స్వాహా చేసు దానికి కుట్రపన్నినట్లు న్నారు. 90 నెల జరిగిన కౌన్సిల్ సమావేశంలో శ్రీ పి మస్తానయ్య ఈ సంగతి బయటపెట్టి అధికార్లను నిలదీస్తే వారు సమావేశంనుండి వాకౌట్ గాచు.

వాకౌట్ చేస్తే సరిపోదు ప్రభుత్వం. రాష్ట్ర ప్రజల కష్టార్జిత సొమ్ము ఎరుగిపోయి అమె జేబుల్లో అధిక్య తిని తిప్పిన వీరిని జిల్లా నిగ్రమింగ

గూడూరు వార్తలు

దానికి పన్నాగాలు పన్నుతున్న ఒకాపు దైవరో శనిపెట్టి వారిని జైలుపలో విం పెట్టి దేహశుద్ధి చేయడం అవసరం.

ఈ ప్రబుద్ధుడు, గ్లాస్ ఫ్యాక్టరీకి వెళ్ళే దారిలోని కాలువపైన ఒక కల్వర్టు కట్టేసి. అది రెండునెలలు తిరగకముందే పగిలి

గూడూరు మున్సిపాలిటీ 9 వ వార్డు దరికి పలు చిల్లిన సిమెంట్ బంతులను వగులగొట్టి. వారిలోని జనసారాన్ని అన్న కారణంగా కౌన్సిలర్ శ్రీ వై. గోపాలరెడ్డి ఆ విషయం ప్రస్తావించి కమీషనర్ దేని దర్యాప్తు అంగీకరించవలెను. దోమల నివారణకు 60 వేలు ఖర్చుపెట్టాలని కౌన్సిల్ తీర్మానించింది.

డి. ఆర్. డబ్ల్యు. కాలేజిలో కంప్యూటర్ సైన్స్

గూడూరు డి. ఆర్. డబ్ల్యు కాలేజిలో బి ఎస్‌సి డిగ్రీకి సంబంధించి కంప్యూటర్ సైన్స్ ప్రవేశ పెట్టాలని నిర్ణయించారు లెక్కలు, ఫిజిక్స్‌తో పాటుగాని, స్టాటిస్టిక్స్ పిజిక్స్‌లతో కలిపిగాని కంప్యూటర్ సైన్స్

—కొరవ 10 వ పేజీలో

స్వాతంత్ర్యం: ధ్యేయమూ-గమనమూ

✿ శారదాకుమార్ ✿

చెకుర్ల వేలా పరిసరా పిత్తాం
తీవరా బరాన్ని విడి తరం నా ధ్యేయం
తీరాచూస్తే పిడికిళ్ళకోరలు విట్టిశోష నే చాస్తాను
తొంకోవాల గ్లాని కష్టోపయార్చి మోపి రక్షించ నా ధ్యేయం
తీరాచూస్తే వెలుగులీ విరగుపడే గుప్తగుణాన్ని బయటికిదీసి వారి
కన్నతల్లిలా ప్రేమ ప్రోత్సాహాన్ని దర్శించుకొనట్టడం నా ధ్యేయం
తీరాచూస్తే అయాలాగ కూలి ప్రేమలు వదలించడం నా వంతైంది
ఉన్నదాన్నే లేనివారితో పంచుకు బ్రతకడం నా ధ్యేయం
తీరాచూస్తే కొంతకాలం ఉపరకోవడం నా వైరాగ్యమైంది
నేను జాగుంటూ తోటివాళ్ళ ఉద్ధరించడం నా ధ్యేయం
తీరాచూస్తే ఎదుటివారి భుజాంపై సవారీచెయ్యడం తప్పడంలేదు
అలాంటి శాంతిసామ్రాజ్యమే నేనను ఎడుకలో బ్రతుకడం నా ధ్యేయం
అయితే అంతంలేని కహాకహాలతో అశాంతితో బ్రమ్మగడం నా లక్ష్యం
ధ్యేయానికీ గమనానికీ ఎంతమాత్రం పొంతన లేనేలేదు చూడు
విరక్త్తైతన్యస్వరూపుడనైన నేను ఎందుకింత దిగజారిపోయాను!
స్వార్థభావానికి లోబడ్డప్పుడు ఏ గార్ధభానికీ నేను తీసిపోను
నా అన్నమాత్రమైన స్వాతంత్ర్యాన్ని ఎలా దేబాడ్చుకు టున్నానో నేను!
నేనెవరో నాకు తెలినప్పుడు స్వాతంత్ర్యం ఒక ధ్యేయమేగాని
జీవనగమనం కాలేదన్నది నా ప్రశ్నం!



నెల్లూరు విష్ణుప్రియ పైనాన్స్ కార్పొరేషన్ వార్షికోత్సవ సభలో ప్రసంగిస్తున్న న్యాయవాది పి గోపాల్, రోటరీ గవర్నర్ జె.వి రెడ్డి ఆడిటర్ జాల్యప్రారన

తెల్లముఖంవేశారు. అంతేకాదు, ఈ విధు లతో రేపర్టే పనిలేపో ఆ మహాశయుడే నిర్ణయించి, కనీసం కమీషనర్ కు, చేర్మన్ కుకూడా చెప్పకుండా కలెక్టరుకు ప్రతిపాదనలు పంపేశాడట కాంగ్రెస్ కౌన్సిలర్లు ఈ అన్యాయాన్ని నిరసిస్తూ పోయి. సిమ్మెంట్ పోయారట కాంగ్రెస్ కౌన్సిలర్ శ్రీ కె. శ్రీనివాసులురెడ్డి ఈ విషయం బయటపెట్టారు ప్రజల డబ్బును పట్టపగల్లగా దోచుకుంటున్న ఇటువంటి సిబ్బందిని పబ్లిక్ వీధుల్లో ఉరితీసినా పాపం వుండదు.

పెనుబర్తి పశువులాస్పత్రికి అరవై మైళ్లనుంచి డాక్టర్ రావాలట!

రాపూరు మండలంలోని పలుగ్రామాలలో పశువులకు గొంతువాపువ్యాధితో మరణిస్తున్నాయని మండలాధ్యక్షుడు శ్రీ పాలగ్రి చంద్రశేఖరయ్య తెలియజేస్తున్నాడు. తానేరర్ల గ్రామంలో ఈరోగం మరీ ఎక్కువగా వుందట. అయితే పశువులకు వైద్యసహాయం మాత్రం అందుతున్నట్లులేదు. పెనుబర్తిలో ఒక పశువులాస్పత్రివుందికాని, అందులో డాక్టరు లేదు. ఆపనెలనుంచి దక్కిలి డాక్టర్‌ను ఇన్‌చార్జిగా పెట్టారు. ఈ రెండుగ్రామాల మధ్యదూరం 60 కిలోమీటర్లు ఆయన వచ్చేదిలేదు, వైద్యం చేసేదీలేదు. ఆస్పత్రిలో మందులూలేవు.

ఈ మాయదారి రోగానికి మరిన్ని పశువులు మాడిపోకముందే, ఒక వైద్య బృందాన్ని ఆ గ్రామాలకుపంపి మందు మాత్రలు సరఫరా చెయ్యండి!

నాలుగడుగులలోతు నీటిలో యానాదికుటుంబాల పాట్లు

రాపూరు టౌన్‌లోని అగ్రహారకట్ట ప్రాంతంలో నివాసముంటున్న 80 కుటుంబాల మొన్నటి వానలకు జలదిగ్బంధంలో చిక్కుకుపోయాయి. ఈ 80 మందీ పల్లా

జిల్లావార్తలు

యానాదులే. వారి కాలనీ చాలా లోతట్టు ప్రదేశంలో కట్టారు. కనీసం రోడ్లుకూడా మెరక చేయలేదు. ఐదేళ్ళ క్రితం రోడ్డు కోసం నిధులు మంజూరు చేశారు కాని, పని మొదలుపెట్టకముందే ఆనిధులను పిల్లెత్తుకపోయింది. మళ్ళీ వారిగతి పట్టించుకున్నవాడు లేడు. ఇప్పుడు కాలనీలో ఇళ్ళచుట్టూ 4 అడుగుల లోతు నీళ్ళున్నాయి పిల్లలైతే ఈదుకొని బయటకురావలసి వే. ఓట్లసమయంలో తప్ప ఏ రాజకీయవాదీ అటువైపు ముఖం చూపడు. అధికారుల కనలే పట్టదు. రాపూరులో గిరిజన సేవా సంస్థలున్నాయి కాని, ఎదుపల్లెనో వారి దృష్టి ఈ అమాయకులపైన పడలేదు.

ఇప్పుడైనా పరాయితీ నేతలు కల్లాయానాదుల దుస్థితిని గమనించి, వారిని జలదిగ్బంధం నుంచి విముక్తి చేస్తే రాజకీయ అభి చేసేవారెవరు?

ఇళ్ళస్థలాలు ఇవ్వరు

ప్రభుత్వ భూమిని ప్రభుత్వ ఉద్యోగులు ఇళ్ళస్థలాలుగా పొందడానికి ప్రభుత్వం అనుమతించిందన్న ప్రచారం అసత్యమని కలెక్టర్ శ్రీ కె. రాజు చెప్తున్నారు ఇళ్ళస్థలాలపై ప్రభుత్వం 1986 లో విధించిన నిషేధాన్ని తొలగించలేదనుట

—కొరవ 10 వ పేజీలో

జమీన్‌రైతు

అయోధ్య ఆశాకిరణం

రామజన్మభూమి వివాదంలో రెండు మతాల నాయకులను ఒక చోటచేర్చి, సామరస్యపూర్వక చర్చలకు నాంది పల్కిన ప్రధాని చంద్రశేఖర్ రాజనీతిజ్ఞతను మెచ్చుకోక తప్పదు. ఉద్రేకాలు, విద్వేషాలు పెరిగిపోయి, విషపూరితంగా తయారైన వాతావరణంలో హిందూ, ముస్లిం మతనాయకులు చర్చలకు అంగీకరించడమే పెద్ద విజయంగా భావించాలి.

నిజానికి చర్చలు ప్రారంభమయ్యాయనేది తప్ప చర్చలకు ప్రాతిపదికకూడా ఏర్పడలేదు. ఇప్పటికీ రెండుపక్షాలూ వివాదాస్పద మసీదుపై పంతుపట్టుతోనే వున్నాయి. రాజీవ్ గాంధీ ప్రతిపాదించిన త్రిసూత్ర పథకంపైకూడా ఇంకా పరిశీలన మొదలుకాలేదు. ఆయన ప్రతిపాదన కొంతవరకు ఆచరణాత్మకంగానే కన్పిస్తున్నది. 16 శతాబ్దిలో రామాలయాన్ని కూలగొట్టి మసీదును నిర్మించినమాట వాస్తవమేనా అన్నది పరిశీలనాంశం. అప్పుడు దేవాలయాన్ని కూలగొట్టి మసీదు కట్టివుంటే ముస్లిం మతవిశ్వాసాల ప్రకారం దానికి ప్రార్థనాస్థలంగా గుర్తింపు వుండదు. అందువల్ల మసీదు పడగొట్టడానికి ఎవరి అభ్యంతరమూ వుండనవసరంలేదు. ఆ ప్రదేశంలో అనాడు అసలు రామాలయమనేదే లేకుంటే ఇక విశ్వహిందూపరిషత్ చేసే ఆగానికి అర్థం వుండదు. గౌరవప్రదంగా ఉద్యమాన్ని విరమించుకోవలసి వుంటుంది.

ఈ రాజీపథకానికి అనుగుణంగానే రెండుమతాల నాయకులూ పరస్పరం ఆధారపత్రాలు, రుజువులు, సాక్ష్యాలు మార్పిడి చేసుకొనేందుకు అంగీకరించారు. డిసెంబరు 25 తేది ఆ మార్పిడికి తుది గడువు; జనవరి 10 లోగా ఇద్దరూ ఎదుటివారి పత్రాలపై అభిప్రాయాలు ప్రకటించాలి. ఆ ఆధారపత్రాల విలువ ఎవరు నిర్ణయించాలన్నది తర్వాతప్రశ్న. అందుకు రాజీవ్‌గాంధీ సూచించిన సుప్రీం కోర్టు ప్రత్యేక బెంచ్ నియామకమే తగినమార్గం.

మొత్తంమీద ఈ విషయంలో నాయకులు ఉద్రేకాలుమాని ఆలోచనకు అస్కారం కల్పించడం ఒక శుభపరిణామం. దీనికను గుణంగా విశ్వహిందూపరిషత్ సైతం కరసేవనుమాని సత్యాగ్రహం చేపట్టాలని నిర్ణయించడంకూడా సంతసించదగిన విషయం. అక్టోబరు 30 నాటి విషాదకర పరిణామాలతో గాయపడివున్న ఉభయమతస్తుల మానసాలను మరింత పుండుచేయకుండా నయంచేసే మందువంటి నిర్ణయం ఇది. ఈ పరిణామాలు మరింత శుభావహంగా పురోగతి సాధించి, రావణాసురుడి కాష్టంవంటి ఈ సమస్యను చల్లార్చగల్గితే ప్రపంచంలో భారతదేశ ప్రతిష్ఠ ఇనుమడిస్తుంది; దేశప్రజలు సంతోషంగా వూపిరిపీల్చుకుంటారు.

ఇక్కడ మనం గమనించవలసిన విషయం ఒకటుంది. అక్టోబరు 30 కరసేవ విషయంలో వి. పి. సింగ్ ప్రభుత్వం ఉభయ మతనాయకులను ఎందుకు ఒక చర్చావేదికపైకి తీసుకొనిరాలేకపోయి ఈ చర్చలు ప్రక్కనపెట్టి సైన్యం ఉపయోగించి, పరిస్థితిని ఎందుకు విషమింపజేశారు అన్న ప్రశ్నలకు వి. పి. సింగ్ జవాబు చెప్పవలసివుంది. ఆయనకు ఆపాటి రాజనీతిచతురత లేకపోయిందా లేక కావాలనే రాజకీయ దురుద్దేశ్యాలతో మైనారిటీ ఓట్లకోసం దేశంలో దావానలం రగిలించారా అన్నది ఆలోచించవలసిన విషయం. అనాడే కరసేవను వాయిదా వేయించివుండినా, రథయాత్రను నివారించి వుండినా, చర్చలు ప్రారంభింపజేసివుండినా, మతకలహాలకు అన్ని వందల అమాయకప్రాణాలు బలి అయ్యేవి కావుకదా!

మండల్ కమీషన్ ద్వారా వెనుకబడిన తరగతుల అభిమానం చూరగొన్న తాను మందిరం సమస్యతో మైనారిటీల ఆదరణ పొందితే, ఎన్నికలలో ఓట్లరాసులు పోగుచేసుకోవచ్చునన్న దుర్బుద్ధితోనే కరసేవకులను రెచ్చగొట్టి ఘోరంగా వి. పి. సింగ్ ప్రభుత్వం వ్యవహరించిందన్న సందేహం కల్గుతున్నది. ప్రధాని చంద్రశేఖర్ పిలవగానే ఇప్పుడు చర్చలకు వచ్చిన మతనాయకులు అప్పుడు మాత్రం ఎందుకు రాకుండా వుండివుంటారు? వారిని పిలవాల్సిన రీతిలో పిలవకపోగా, పత్రికలలో అనవసర హెచ్చరికలుచేసి, పోలీసులనుదించి పరిస్థితి విషమింపజేశారనాడు. తన పదవిని పదిలం చేసుకోవడం కోసం దేశంలో అరాచకం సృష్టించిన వి. పి. సింగ్ వంటి కుత్సిత నాయకులను గుణపాఠం చెప్పేరోజు ఎప్పుడు వస్తుందోమరి!

జమీన్‌రైతు

6-12-1940

16 పేజీలు అణా

కమతం షణ్ముగంగారి సత్యాగ్రహం

నేటిదినం (6-12-40) ఉదయం 8 గంటలకు షణ్ముగంగారు వెంకటగిరిలో సత్యాగ్రహంచేసారు. గూడూరు సబ్‌జైల్లోనుగారు అక్కడే మకాంచేసివున్నారు.

నెల్లూరు ముచ్చట్లు

మలేరియా దేవతకు పుట్టినిల్లగు శ్రీహరికోట, వేనాడులలో మా ఉత్పాతం వ్యాపించలేదు. ఇక జిల్లాలో అన్ని ప్రాంతాల్లో, అన్ని ఊళ్ళలో మూర్ఛ మూలుగుతున్నారు. కలరా అంత భయంకర స్వరూపిణి కాకపోయినా కలరాకంటే హెచ్చుమందినే మ్రింగుచున్నది. కొన్ని ఊళ్ళలో గంజి నీళ్ళకే గతిలేకుండే కొన్ని ఊళ్ళలో గంజికాసిచ్చేవారికే గతిలేదు.

జిల్లాబోర్డువారు స్పెషల్ స్టాఫును ఏర్పాటుచేసి మందులు, సలహాలన్నా అందరికి అందేట్లు చెయ్యాలి. గూడూరుకు దూర్పు విశ్వారంలో నదీ ఆ పోరవిహార తాండవం కనుపిస్తోంది.

• • •

గత 30 తేది ఉదయం 6 గంటలకు ఒక పర్యాయము, 10 గంటలకొక పర్యాయము తన ఇంట్లో దొంగతనం జరిగినదని, తన ఇంటి ప్రక్కనవే రెండు పర్యాయములు దొంగతనం జరిగినదని ఇస్కా వెంకయ్యగారు వ్రాస్తున్నారు. నెల్లూరు టౌను పోలీసు స్టేషనుగారు మైపాడు సత్యాగ్రహం చేస్తారు.

• • •

నాయుడుపేట రాజ్లడు ప్లాన్పుకు అందరూ విచారపడుతున్నారు. పోను పుండుందే!

మీరాబాయి నాటకము

నెల్లూరుటౌనుహాలులో డిసెంబర్ 16 మూలస్థానేశ్వర దేవాలయ సహాయార్థం హైస్కూలు సొసైటీ వారిచే కవికోకిల దువ్వూరు రామిరెడ్డిగారిచే రచింపబడిన మీరాబాయి నాటకం ప్రదర్శింపబడును

బజారు ధరలు

బియ్యం (మేలు)	రూ 1 కి	6 శేర్లు
బియ్యం (పర్పగి జ)	,,	6½ శేర్లు
జొన్నలు	,,	16½ శేర్లు
సజ్జలు	,,	18 శేర్లు
రాగులు	,,	14½ శేర్లు
ఉప్పు	,,	18 శేర్లు
కందిపప్పు 1-వ రకం	,,	6 1/4 శేర్లు
2-వ రకం	,,	7 1/4 శేర్లు
పెసలు	,,	6 1/2 శేర్లు
మినుములు	,,	6 శేర్లు
చక్కెర	వీశ	0-6-0
మిరపకాయలు 1-వరకం	,,	0-8-0
,, 2-వరకం	,,	0-7-0
చింతపండు 1-వరకం	,,	0-8-8
,, 2-వరకం	,,	0-8-0
నువ్వులనూనె	,,	0-8-0
వేరుశెనగనూనె	,,	0-6-6

50 ఏళ్ల క్రితం ఈ వారం

ఇక 10 గజాల్లోనే పట్టపగలు ఇలా.టి దొంగతనాలు జరుగుతున్నాయని చెప్పకోడానికి సిగ్గవుతున్నది.

• • •

8-12-40 వంగల్లు కోదండరామ రెడ్డిగారు తోటపల్లి గూడూరులో, 16-12-40 రేబాల సుబ్బరామరెడ్డిగారు కావలిలో (18 నుండి 16 తేదీకి మారింది) 16-12-40 బత్తెన పెద మాల్యాద్రినాయుడుగారు కందుకూరులో, 19-12-40 ఓరుగంటి వెంకట సుబ్బయ్యగారు నెల్లూరులో, 28-12-40 బెజ్జంకంటి రామస్వ

అధికారుల అవకతవకలే టౌన్‌బస్‌ల అధ్వాన్నస్థితికి కారణం!

టౌనుబస్సుల లాటవరుస్తున్నారు అని గతవారం వ్రాశాను; కాని టౌనుబస్‌యజమానుల తోలవలుస్తున్నారు అని వ్రాసి వుంటే బాగుండేది. ఎందువల్లనంటే ఇటు ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంటుకాని, అటు పోలీసు డిపార్టుమెంటుకాని తీసుకొనే ఎటువంటి చర్యలకైనా బస్ యజమానులే బలికావలసివస్తున్నది. యజమానులు పరంగా తప్పులులేవని చెప్పలేము; కాని వాటిని చూసీచూడనట్లు ఉపేక్షించడం ఎవరితప్పు? టౌనుబస్ వ్యవస్థ పూర్తిగా భ్రష్టుపట్టి, అదుపు తప్పిపోయేవరకు ఊరకుండి, ఆ తర్వాత ఒక్కసారి రెచ్చిపోయి, అధికార అహంకారంతో విజృంభించి, బస్‌లనన్నింటినీ నిర్బంధించి, వేలకు వేలు అపరాధపు పన్ను విధించి ఆ వార్తల ద్వారా అధికారులు ప్రచారంపొందేబదులు ఎప్పటికప్పుడు అదుపు చేసివుండవచ్చు కదా?

ఇప్పుడైనా అధికారులు పత్రికలలో ప్రకటించినవన్నీ నిజాలుకావు. బస్‌లకు స్పీడ్ కంట్రోలుచేసే పరికరాలు బిగించినట్లు చెప్పారు. కానీ ఒక్క బస్‌కూ అవి బిగించలేదు; నాయిస్‌లెస్ హారన్లు బిగించామన్నారు. కాని చెవులు చిల్లులుపొడిచేఎయిర్ హారన్లే ఇంకావున్నాయి. ఎన్నిమోసగించ దానికి ఇటువంటి ప్రకటనలు చేస్తున్నారు, అధికారులు?

ఆర్ టి ఓ ఎంత అరచి గీపెట్టినా, బస్‌లు తమకునిర్దేశించినరూట్లలో తిరగడం లేదు. పాత 1 నంబరు బస్సు వేదాయపాళెం నుంచి వి ఆర్ కాలేజి మద్రాసుబస్టాండు, మూలపేటమీదుగా తిరగాలి; కాని, ఆ బస్సు ...

జమీన్‌రైతు

ఆఫీసు మీదుగా తిప్పుతున్నారు రూట్ నంబరు 15, అయ్యప్పగుడి బోసుబొమ్మం మధ్య 30 నిముషాంలో ప్రయాణంచేయాలి; 17 నంబర్ రూట్‌కు అదే మార్గంలో ప్రయాణానికి ఇచ్చిన వ్యవధి 50 నిముషాలు. ఎందుకీ వ్యత్యాసం? ఒకే రూట్‌లో ఒకే సమయంలో 3, 4 బస్‌లు బయల్దేరేటట్లు సమయం నిర్ణయించి బస్‌ల మధ్య పరుగు పందెం సృష్టించారు. ఒప్పుకోదన్నారు కాని ఇనమడుగు నుంచి వేదాయపాళెంవరకు 16 కిలోమీటర్ల రూట్ ఇచ్చారు.

ప్రయాణీకులకు ఈ సంగతులు తెలియవు; అధికార్లు తెలియనివ్వరు. తప్పంతా మామీద త్రోసి, బస్ యజమానులంటే ప్రజలు అసహ్యించుకొనే పరిస్థితి సృష్టిస్తున్నారు. పరిస్థితి అవగాహన చేసుకుంటా, అదుపుచర్యలు చేపట్టడంవల్లనే ఈ పరిస్థితి. ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని, టౌనుబస్‌లను సమగ్రంగా అధ్యయనంచేసి, సక్రమరూటులు, సమయాలు నిర్ణయిస్తేతప్ప, బస్‌లు బాగుపడవు.

నెల్లూరు — ఒకటౌన్ బస్‌యజమాని

చిలకపాటి సీతాంబ

నెల్లూరుజిల్లాకుచెందిన ప్రాచీన ఆంధ్రీ రచయిత్రి స్వర్గీయ చిలకపాటి సీతాంబగారిని ప్రస్తుత పాఠకలోకానికి పరిచయం చేస్తూ శ్రీ ఉడాలి నరసింహశాస్త్రి వ్రాసిన వ్యాసం చక్కగావుంది గృహజీవనాన్ని

— తరువాత 6వ పేజీలో

చేపలన్నీ అమ్మినా కరెంటు బిల్లుకు సరిపోవు!

కేవలం పెంపకాన్ని పరిశ్రమక్రింద గుర్తించి యూనిట్‌కు రూ 1.10 లెక్కన కరెంటుఛార్జి కట్టాలని విద్యుత్ బోర్డు చేస్తున్న ఒత్తిడి నిరసిస్తూ, నెల్లూరుజిల్లా ఫిష్ ఫార్మర్స్ అసోసియేషన్ 8 తేదిన కలెక్టరేట్ ఎదురుగా ధర్నా జరిపింది.

చేపల పెంపకం ఇటీవలికాలంలో జిల్లాలో ప్రధాన వ్యవసాయ పరిశ్రమగా అభివృద్ధి చెందుతోంది. అధమపక్షం ఐదు వేల ఎకరాలలోనైనా చేపల పెంపకం జరుగుతూ దీన్ని జీవనసరిగా ఉన్న ప్రతి రైతూ ఆరోగ్య సమస్యలు గుంటలు త్రవ్వేస్తున్నారు. కూలీల సమస్యతో సతమతమయ్యే గ్రామాలలో ఇది మరీ జాస్తిగావుంది.

మామూలు వ్యవసాయంకంటే సులువు, లాభదాయకమనేగాని, దీనితో రైతులు లాభదాయకులయ్యే పరిస్థితేమీలేదు. వ్యవసాయంలో వున్నట్లే దీనిలోనూ మార్కెట్ సమస్యలున్నాయి. పదినెలలు స్వంత బిడ్డలను లాగినట్లు పెంచి, కంటిల్లా పోయే లోగా రాలి చెడిపోయి సర్వం పోగొట్టు కొనే దురదృష్టవంతులూ వున్నారు. రేట్ల హెచ్చుతగ్గులున్నాయి.

కానీ ప్రభుత్వం మాత్రం చేపల పెంపకం రైతులను కోటీశ్వరులలాగా చూస్తున్నట్లుంది. కరెంటు ఛార్జి మీటరు ప్రకారం కడితే, చేపలు మొత్తం అమ్మినా కరెంటు బిల్లుకు సరిపోదు. కేంద్ర ప్రభుత్వం, బ్యాంకులు, నాబార్డ్ వంటి సంస్థలు చేపల పెంపకాన్ని వ్యవసాయం క్రింద పరిగణిస్తున్నాయి. ఒక్క రాష్ట్ర ప్రభుత్వమాత్రం దీన్ని పరిశ్రమ అంటున్నది. అంత తక్కువ ఒకరారైతే, ఇలిపి కట్టేది ఒకదారన్నట్లున్న విద్యుత్ బోర్డు వైఖరి పరేశ్యనుంచి మారడం లేదు. ప్రభుత్వాలుమారినా దాసమాత్రం వనసు మార్చుకోవడంలేదు. కొంతకాలం న్యాయ స్థానాల స్టేలు ఇవ్వటంద్వారా రైతులను కాపాడాయి. ఇప్పుడు అవీ రైతులను చేర

సింహపురి

నివ్వడంలేదు. హైకోర్టు స్టే నిరాకరిస్తున్న సంగతి తెలియగానే విద్యుత్ అధికార్లు తీవ్రపైపడి, వేలకువేలు బిల్లులు చేత పట్టుకొని రైతులను పీడిస్తున్నారు. ఆ బిల్లులు కట్టి చేపలు పెంచేకంటే, త్రవ్విన గుంటలు పూడ్చి పైన సాగుచేసుకోవటం ఉత్తమం.

అందువల్లే చేపలరైతుల సమూహ ధర్నా జరిపింది. శ్రీ సామల గోపాల రెడ్డి నాయకత్వంలో కలెక్టరును కలిసి వినతిపత్రం ఇచ్చారు. సంఘం అధ్యక్షుడు శ్రీ ఎన్ సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో 650 మంది రైతులు లారీలలో పెద్ద ఊరేగింపు నిర్వహించారు. ఆ మరికి ట్లాబ్‌రేట్ నిర్ణ యిస్తేనవ్వ, మీటర్ల పద్ధతిలో బిల్లులు కట్టేది లేదని, కిస్తు చెల్లించేస్తే ఒప్పుకోమని రైతులు ఇట్టిమేటమ్ ఇచ్చారు. దారు సంఘటితంగా, గట్టిగా అదేమాటపై నిల బడితే ప్రభుత్వం దిగిరాక ఏమిచేస్తుంది!

కమర్షియల్ ట్యాక్సెస్ ఎన్ జి ఓ ల సంఘం

ఆం. ప్ర కమర్షియల్ టాక్సెస్ ఎన్జీఓల సంఘానికి నూతన కార్యవర్గం ఎంపికైంది. ఎన్జీఓల సంఘం జిల్లాకార్యదర్శి శ్రీ పి. నాగభూషణరావు ఎన్నిక నిర్వహించారు.

అధ్యక్షుడుగా శ్రీ ఎన్ వై. జాన్, సహకార అధ్యక్షుడుగా శ్రీ పి. కోటేశ్వర రావు, ఉపాధ్యక్షులుగా ఎ వి. శంకర రావు, ఎస్ మహబూబ్ బాషా, కార్య దర్శిగా ఎస్. వి. ఎస్. శ్రీనివాసరావు, ఆఫీసు కార్యదర్శిగా శ్రీ కె రాజకోటయ్యం సంయుక్తకార్యదర్శులుగా కె పూర్ణచంద్ర రావు, ఎస్ ఎల్. కాంతారావు, కోశాధి కారిగా శ్రీ ఎం డి. షిరాజుద్దీన్ అహ మ్మద్ ఎన్నికైనారు.

తర్వాత సంఘం సమావేశం జరిగింది. రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ డి. భాస్కర్, కార్యదర్శి శ్రీ ఆర్. శ్రీనివాస రావు, విజయవాడ డివిజన్ అధ్యక్షుడు

—కొరవ 8 వ పేజీలో

సణుగుడు

- బంగోరె జ్ఞాపకానికొస్తున్నాడు!
- పేరిగాడి దస్త్రాలుపలె సాగిన వెంకటశివయ్యగారి ఫైళ్ల దర్బారు!

ఎందుకో ఈమధ్య తరచు బంగోరె గుర్తుకు వస్తున్నాడు మొన్న నవంబర్ 6 తేదికి ఏడేళ్లయింది. ఆ సాహిత్య పోరాటకారుడి శరీరం హిమాలయపు మంచుసీటలో విలీనమై! తన లోలోపల సెగలు, పొగలు తీర్చే సాహిత్య పరి శోధనాతృష్ణ అనబడే అగ్నిపర్వతాన్ని అదుపుకొంటత్రైనే తప్ప చల్లార్చలేవను కొన్నాడేమో! ప్రతికూలంకాలం ఏదో తెలియని అశాంతితో, ఆరాటంతో, మనస్తాపంతో, నిర్వేదంతో బ్రతికిన బంగోరె అక్కడ, కనీసం ఆనతి గర్భంలోనైనా విశ్రమించి వుంటాడో, లేక మీదక్రింద దాగిన నిజాలను వెలికితీయాలనే తపనతో తల్లడిల్లుతున్నాడో తెలియదు.

కె వి రమణారెడ్డి గారు తాకోలు బంగోరెను 'రీసెర్చి గెరిల్లా' అన్నాడు. బంగోరెవంటి ఉడుకు మిడుకు వ్యక్తి, రాజ కీయపరంగా దాడికి ఠాలేకపోయినా తన్ని అసంతృప్తితో సాహిత్య తీవ్రవాది అనే బిరుదునిచ్చి సంతృప్తి పడ్డట్టున్నా డాయన. కాని నామటుకు నాకు బంగోరె పాత్రికేయ వృత్తినుంచి ప్రక్కదారులు త్రొక్కి, సాహిత్య పరిశోధనారంగం వైపు దృష్టి సారించకుండా వుండి వుంటే. తెలుగుజాతి గర్వించదగిన జర్నలిస్టుగా ఎదిగి వుండేవాడేమోననిపిస్తుంది. బ్రౌను వదలిన లైబ్రరీగదులలో, చెదలు పట్టిన బాటాను కట్టల దుమ్ముదులుపుతూ, ఎక్కడో ఏదో తెలియని సాహిత్య పు తీగ కాలికి తగిలితే, దాన్ని పట్టుకొని డొంకంతా కదిలించాలనే పంతంతో, రోజులు, నెలలు, సంవత్సరాలు అవిరళంగా తిరిగి, అపరాధపరిశోధకుడిలా, చివర కొత్సేసరికి ఏదో ఒక అవాంతరం ఎదురై, అసంతృప్తికి గురై అశాంతితో సతమత మైపోయాడు బంగోరె పండితుల సాహ చర్యమే అయన్ను పాత్రికేయ ప్రపంచం

డోలేంద్ర

నుంచి దూరం చేసిందేమో తెలియదుమరి! పుస్తకలోకాన్ని పట్టిన చెద పురుగులను ఏరిపారవేసే పోరాటంలో, తానే పుస్తకాల పురుగుగా మారిపోయి, మాయమైపోయాడు బంగోరె.

సగం చెదలుతినగా మిగిలిపోయిన కాగితంలో లేదా ప్రతిలో అర్థమయ్యీ కానట్లు కన్పించిన చరిత్రను వెలికితీయాలనే తప నతో అర్ధరాత్రి, చీకట్లో ఏస్మశానంలోనో గోరీమీద పేర్లు చదవడానికి కాగడా 'వృధా' (ఈ మాట చే వన్ను తరిత్ర

—కొరవ 8 వ పేజీలో

సంస్కృత పండితుల సందేహాలు తీర్చిన జర్మన్ దేశపు మహామేధావి-మాక్స్‌ముల్లర్

"They are truthful than any other Nation. Their whole literature from beginning to end is pervaded by reverence to truth" అంటూ ఒక లేఖలో తన భారతదేశ భక్తిని ప్రకటించుకొన్న మహనీయుడు, జర్మన్ దేశస్థుడు మాక్స్‌ముల్లరు. "మోక్షమూలర భట్టు" అని తన పేరును సంస్కృతీక రించుకున్నవాడు.

భారతదేశ వేదపండితులు పిత్రుకర్మల్లో సమర్పించే లోపతులు, కాలువలు, రాగి పాత్రలు తనకు బహూకరించగా పరమ ప్రీతితో ధరించి తన ఇంటికి అతిథులుగా వచ్చే విద్వాంసులను, విదేశీయులను ఆశ్చర్యచకితులను చేసిన 'కర్మిష్ఠ బ్రహ్మర్షి' ముల్లరు. మనదేశ సంస్కృతిని, గౌరవాన్ని వేదాలు, శాస్త్రాలు, ఉపనిషత్తులలో దర్శించిన మనీషి ఈయన. గ్రీకు, లాటిన్, ఫ్రెంచి, ఇటలీ, ఇంగ్లీషు, బెంగాలీ, పాళీ మొదలైన బహుభాషాలక్షణగ్రంథాలు వ్రాసి, విశిష్ట సన్మానాలు పొందిన దివ్యమేధస్సు ఆయనది. కాశీ పండితులు, పూనా విద్వాంసులు సాయన భాష్యసమేతంగా, సస్వరంగా ఇంగ్లీషులో ఆయన ప్రచురించిన ఋగ్వేదాన్ని (1847) నిశితంగా పరిశీలించి "వేదశాస్త్ర సంపన్నుడు" తప్ప ఇంత కృషి చేయ లేరని మెచ్చుకున్నారు అరుదైన తాళ

మాచవోలు శివరామ ప్రసాద్ ఎం. ఎ.

పత్రాలను వివిధదేశాల గ్రంథాలయాలలో సేకరించాడు. సాయనుడు భాష్యంలో ఉదహరించిన అలభ్య గ్రంథాలన్నీ అముద్రితాలుసైతం సేకరించి, తనకు గురుప్రాయులైన విల్సన్, బర్నాఫ్‌ల

—కొరవ 9వ పేజీలో

గ్రంథసమీక్ష

నేను ఎవడను?

ప్రతులకు - ప్రచురణ కర్త టి. యన్. వేంకటరామన్ ప్రెసిడెంటు, ట్రస్టుబోర్డు, శ్రీ రమణా శ్రమము, తిరువణ్ణామలై.

వెల రు 1-00

భగవాన్ శ్రీ రమణమహర్షి తమిళ రచనకు ఇది అనువాదము ఈ గ్రంథ ములో శివప్రకాశముపిళ్లై అడిగిన 28 ప్రశ్నలు దానికి ఉత్తరములు వున్నవి మహర్షి రచించిన జ్ఞానోపదేశ గ్రంథము లలో ఇది మొదటిది 'విచారసంగ్రహము'ను మహర్షి రచించారు. ఇది యోగవిషయాన్ని తెలియజేస్తుంది.

సామాన్యంగా మానవులు సుఖశాంతులు కలిగివుండవలెనని కోరుతాడు కాని ఎంత

—కొరవ 9వ పేజీలో

నెల్లూరు చుట్టూ జిల్లా
విహంగ వీక్షకుడు

జనార్దనరెడ్డి

విద్యాశాఖ మంత్రి శ్రీ ఎన్. జనార్దన రెడ్డి రేపు (8 తేది) ఉదయం నెల్లూరు వస్తున్నారు. మధ్యాహ్నం వరకు మనుబోలు కృష్ణాపట్నం గ్రామాలలో పర్యటన; 9 తేది మనుబోలు, వెంకటగిరి ప్రాంతాలలో పర్యటన; తదుపరి కార్యక్రమం నిర్ణయం కావాలి.

ఇన్ ఛార్జి మంత్రి

జిల్లా ఇన్ ఛార్జి మంత్రి శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ 6 తేది నెల్లూరు వచ్చారు. అల్లూరు, కోవూరు, విడవలూరు, ఎ.ఎస్. పేటలలో రిల్లుల్ని ప్రారంభించి, అదేరాత్రి రాష్ట్రీకార్ ఎక్స్ ప్రెస్ లో తిరుగు ప్రయాణం కట్టారు.

సదానంద కాకదేశి

విశ్వహిందూ పరిషద్ అఖిలభారత కార్యదర్శి శ్రీ సదానంద కాకదేశి 29 తేది నెల్లూరు సందర్శించారు. పరిషద్ కార్యకర్తలతో ముచ్చటించి, బహిరంగసభలో మాట్లాడి, అదేరోజే తిరిగి వెళ్ళిపోయారాయన.

పి. సి. సి. నేత రాక ప్రహసనం

పి.సి.సి అధ్యక్షుడు శ్రీ వి. హనుమంతరావు 5 తేది నెల్లూరు పర్యటన అనలే నవ్వుంపాలుగావున్న జిల్లా కాంగ్రెస్ పార్టీని మరింత అపహాస్యం చేసింది. హనుమంతరావుగారు తన పర్యటనకు జన చైతన్యయాత్ర అని నామకరణం చేసుకున్నారు. కాని అందులో జనం సంగతేమోకాని, చైతన్యం మాత్రం కన్పించలేదు. ముఠాతత్వంగా చీలిపోయిన కాంగ్రెస్ పార్టీ నాయకులను సమీకరించడానికి కాకపోయినా, కాని తమ్ములాటలు చూసి ఆనందించడానికి వచ్చినట్లున్నారాయన.

4 తేది సాయంత్రం రావలసినవారు, అర్ధరాత్రికి నెల్లూరు చేరారు. అల్లూరు రోడ్డు గేట్ దగ్గరనుంచే స్వాగత సన్నాహాలు చేసిన యువజన నాయకుడు శ్రీ కె. శ్రీధర్ రెడ్డి ఆ ఆలస్యానికి నీరసపడిపోయారు... పాటికొద్దు పది రాత్రింబవళ్ళు వ్యధా అయితే ఎవరికైనా బాధేకదా! అంతకుక్రితం ఆయన దాపరిలో యానాదిరెడ్డిగారు ఇచ్చిన టీ త్రాగారు.

యువ కాంగ్రెస్ నాయకుడు శ్రీ దేవకుమారరెడ్డి రాజపాళెం దగ్గర కాపుకాచి స్వాగతమాల వేశారు; డి.సి.సి అధ్యక్షుడు శ్రీ కె.వి. సుబ్బారెడ్డి పెన్నాబ్రిడ్జి దగ్గర అలంకరణ్ను వేసుకున్నారు. ఈ అంచెలవారీ స్వాగతంతోనే పిసిసి నేతకు జిల్లా పరిస్థితి అర్థమైపోయి వుంటాది.

5 తేది ఉదయం డిసిసి బ్రేక్ ఫాస్ట్; మధ్యాహ్నం రాజమోహన్ రెడ్డిగారి లంచ్; రాత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విందు; మధ్యలో ఇందిరాభవన్ లో కార్యకర్తల సభ. పి.సి.సి సమావేశం, కోటరీ అనుచరులతో భేటీ... సభ్యులు ఈ విధంగా తూతూమంత్రంగా సాగడం మర్యాదపడిన చేతకు అవసరమనుకోలేదు; చైతన్యం తెచ్చే తీరిక లేదు. డిసిసి నూతన ప్రెసిడెంట్... పదిపాఠం తలాతోక పేర చెప్పరాని చంద్రమోహన్ రెడ్డి ఆ సామాన్యంతో తెచ్చిన సిపాయి చీటీ మాయమైంది. ప్రతిమలాదు కన్నా దట హనుమంతరావు కన్నా మాగ్రం ... పక్షపాతి పెట్టింది.

పత్రికల్లో అవన్నాసాటు 'పి.సి.సి అధ్యక్షుల స్థాయిలోకాక, ఆ పదవిలో కూర్చున్న వ్యక్తిగా సంస్కారానికి తగినట్లే వుంటిపాయి. కె.వి. సుబ్బారెడ్డిగారికి తెల్సేవళ్ళే తెలియలేదు. పూనకం వచ్చినవాడి మాదిరి సభ్యత మర్చిపోయి మాట్లాడారు. కె.వి. రెడ్డిపై తనకున్న అక్కసునంతా వెళ్ళగక్కారు. ప్రజల్లో కొసాధిక తప్పు తునేపాటి అభిమానం కూడా నిల్చుకోలేక, ఆ తప్పు తనను పీడించిన వారినని ఆక్రోశిస్తే ఏమి లాభమంటే సుబ్బారెడ్డిగారు. మరింత పరువు పోగొట్టుకోవడం తప్ప!

హనుమంతరావు డి.సి.సి పై ఏ అభిప్రాయానికొచ్చిందీ బయట పెట్టకుండా, గుంభనంగా రాత్రి మెయిల్లోనే బయల్దేరి విజయవాడ వెళ్ళిపోయారు.

ఎస్. ఐ. ని కొడితే దిక్కులేదా?

నెల్లూరు రెండవ టౌన్ ఎస్. ఐ. శ్రీ రజనీకాంత రెడ్డిని నవంబరు 26 తేది రాత్రి ఆర్. ఆర్. వీధిలోని నిర్మల హోటల్ సిబ్బంది కొట్టారట. పోలీసులకే పరువు తీసిన ఈ సంఘటన అత్యంత నాటకీయంగా జరిగింది. హోటల్ యాజమాన్యం పెద్దల నియమాల ప్రకారం రాత్రి 10.30 తర్వాత టౌన్ లో ఏ హోటల్ తెరచి ఉంచకూడదు. కాని టౌన్ లో దగ్గరగా అర్ధరాత్రివరకు వ్యాపారం కొనసాగించటం మామూలే. పోలీసులు చూసీచూడనట్లు పోతుంటారు. వారట్లా పోవడానికి వచ్చే స్టేషన్ కు ప్రతి బార్ యజమాని నెల మామూళ్ళు సమర్పించడం మామూలే. అది నంగా పోరాడుతూ, అధికారులవల్ల ఇప్పుడు జరిగిన సంఘటనతో ఆ విధి వింతగా కనిపిస్తుంటాయి.

26 తేది రాత్రి టూ టౌన్ ఎస్. ఐ. నిర్మల హోటల్ కు వెళ్ళి బార్ మూసేయమన్నారట. సిబ్బంది అందరూ ప్రకారం తెక్కరేసి ట్లుకేరు. అక్కడ చిన్నఘర్షణ జరిగిందట. సిబ్బంది కొందరు ఎస్. ఐ. కారులోంచి వెళ్ళేదాకా అడ్డుకున్నారట. పోలీసులు పట్టుకుపోయి కేసు పెట్టారు. ... పోలీసులుండగా మూకుమ్మడిగా తరిమి బార్ లోపల బంధించి ఎస్. ఐ. ను విడిచి రాలేదు. తర్వాత హోటల్ సిబ్బందిపైన కేసు పెట్టారు. సమాచారం తెలిసి రాకుండా హోటల్ యజమాని శ్రీ పి. అయ్యప్పరెడ్డి మాత్రం అరెస్టు కాకుండా తప్పించుకుపోయారు.

సినిమా స్టైల్లో జరిగిన ఈ సంఘటన వల్ల జిల్లా పోలీసు అధికారులు తీవ్ర అసంతృప్తి చెందిన సంబంధీకులపై చర్య తీసుకున్నారు.

—కొరవ 6 పేజీలో

కావలి డి. ము. కోర్టులో

I. A. 44/88 O. S. 7/86

1) పేపాల చినసుబ్బయ్య, 2) కారసాల సుబ్బయ్య, 3) పెద్దిరేని తిరిపాలు.

-పిటిషనర్లు (వాదులు)

Vs

1) తేటినేని కృష్ణయ్య, 2) గుర్రం మాలకొండయ్య, 3) ఓట్టూరు తిన నరసింహం, 4) యుద్ధపూడి రామచంద్రయ్య 5) యుద్ధపూడి వీరాస్వామి, 6) గుర్రం వెంకయ్య

—ప్రకటన—

ఈ దెబ్బనిన వాదులు తమకుగా నున్న రాజా 'ఎ' షెడ్యూలు దాఖలా గుంటలవారు ఆయకట్టుదారుల తరపునున్న రిప్రసెంటేటివ్ కెపాసిటీలో దావా వేయుటకు పర్మిషన్ కోరినందున శ్రీ కోర్టువారు 21-10-88 తేదీన పర్మిషన్ ఇచ్చియున్నారు. అందుపై ఆక్షేపణలు తెలుపుకొనుటకు 10-12-1990 తేదీన వాయిదా వున్నందున ఇందు విషయమై ఆక్షేపణలు వున్నయెడల ఆరోజు పగలు 10 గంటలకు పై కోర్టులో హాజరై తెలుపుకోవలెను.

—వై. జానకిరామయ్య
వాదుల అడ్వకేటు, కావలి

నెల్లూరు ముచ్చట్లు

(6వ పేజీ తరువాయి)

తీసుకోమని కోరుతూ వినతిపత్రం సమర్పించింది. అయితే ఇంతవరకే చిన్నలారి వాడుల త్వరగా చేసుకోవడం వల్ల కొలోనీ స్టేషన్లలో పార్కు చేయుట చేయించేకు పాడ్పడేది జిల్లాజురల్ సెక్రటరీ ఎస్. బి. ఆర్. తిరుగ్రాసీ, సంబంధితులకు స్టేషన్లో జెయిల్ యిచ్చి విడుదలచేశారు.

నెల్లూరులో ఒక పోలీసు సబిన్స్పెక్టర్‌ను బదిలీ చేయడం వల్ల సంఘటన ఇటీవల కెక్కువగా జరగలేదు. పోలీసు శాఖ అంటే ఎంత అలుసైపోయిందో తెలుసుకోవడానికి ఇదొక నిదర్శనం.

ఫోటోగ్రాఫర్లతో సారాయిత సంబంధానికి దక్కవలసిన పోలీసుల నిర్లక్ష్యమే ఈ అలుసుకు కారణమవడం అసంగతం కాదు. ఈ ఎస్. ఐ. ఎవరో గాయపరచడం జానపదంలో ఇంత పెద్ద రగడ అయింది కాని, మామూలుగావచ్చే పోలీసులైతే ఈ చెప్పకుండానే వెళ్ళిపోయేవారట.

ఇటువంటి సంఘటనలప్పుడైనా అధికారులు కఠినంగా వ్యవహరించి తమ శాఖ ప్రతిష్ఠ నిల్పుకొంటే ప్రజలతో గౌరవం నిలుస్తుంది; తమ్ముడు కూడా ఏ. బి. టి. యా పోలీసు చేశాడని తాము పెట్టిన కేసును తామే తారుమారుచేస్తే కాకీ గుడ్డలవాళ్ళను కాకులు కూడా లెక్కచేయవు.

లెక్చరర్ల దీక్ష

అధికారులచుట్టూ, మంత్రులచుట్టూ కాళ్ళరిగేట్లు తిరిగి, కన్పడిన దేముడికల్లా మ్రొక్కి, కట్టలు కట్టలుగా వినతిపత్రాలు సమర్పించినా ఫలితం కన్పించపోయేసరికి పార్టుటైం లెక్చరర్లు వస్తున్న నిరసన ప్రకటిస్తున్నారు. 6 తేదినుంచి వి. ఆర్. కాలేజి ఎదుట వారి రిలేదీక్షలు సాగుతున్నాయి. 4 తేది కొద్దిసేపు రాస్తారోకో కూడా జరిపారు.

పాపం, అందరూ అయ్యవార్లు; ఆగం చేయడం రాదు; మూకబలం లేదు; మొక్కడంతో చిల్లరదేవుళ్ళకు కూడా మొక్కారు కాని, మొక్కులు చెల్లించి ప్రసన్నం చేసుకొనే శక్తి లేనివారు. ఏ అధికారి ఇక వారి మొర వింటాడు? ఏ దేముడు కరుణిస్తాడు? వస్తుం దీక్ష పూనితే పూలమాలలు అప్పు, తరువాత మౌనం అప్పు ఫలితం వుంటుందంటారా?

ఆనందనిలయం ఆవిష్కరణ

తిరుమల తిరుపతిదేవస్థానం పండితుడు శ్రీ ముదివర్తి కొండమాచార్యులు రచించిన "ఆనందనిలయం" పద్య ప్రబంధాన్ని 24 తేది పద్మావతి మహిళా గ్రంథాలయ భవనంలో ఆవిష్కరించారు. సాహిత్య సదస్సు యాజమాన్యంలో జరిగిన ఈ సభకు రోటరీ గవర్నర్ శ్రీ జె. వి. రెడ్డి అధ్యక్షత వహించారు. కళాప్రపూర్ణ డాక్టర్ మతుకుమల్లి కోదండరామరెడ్డి సభ ప్రారంభించారు. శ్రీమాన్ కె. ఎస్. రామానుజాచార్యులు పుస్తకసమీక్ష చేశారు. శ్రీ ఎర్లపల్లి గోవిందురెడ్డి కొండమాచార్యులుగారిని దుశ్శాలువతో సత్కరించారు. సాహిత్య సదస్సు అధ్యక్షుడు శ్రీ గోసుకొండ వెంకటసుబ్బయ్య ప్రసంగించారు, శ్రీ రామకృష్ణ సేవాసమితి కార్యదర్శి శ్రీ శారదా కుమార్ కొండమాచార్యులు గారికి డాక్టరేట్ ఇవ్వవలసిందిగా విశ్వవిద్యాలయాలను కోరుతూ వందనాలు చెల్లించారు.

"మహాకోలా"

'మహాకోలా' అనే మారుపేరుతో, మోదేటిపొడుగునవుండే సీసాతో ముస్తాబు చేసుకున్న 'థమ్స్ అప్'ను 4 తేది నెల్లూరులో విడుదలచేశారు. 'హోటల్ శివం'లో జరిగిన ఈ ప్రవేశోత్సవంలో పినాకినీ బెవరేజస్ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ పి. చిదంబరం, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ శ్రీ చిన్నారిరావు, ఎస్. బి. ఐ. స్మాల్ ఇండస్ట్రీస్ బ్రాంచి మేనేజర్ శ్రీ ఇబ్రహీం తదితరులంతా పాల్గొన్నారు.

"లెహర్ పెప్సి"

'టాటా'ల ద్వారా ఇండియాకు వచ్చిన అమెరికా పానీయం లెహర్ పెప్సి 6 తేదినుండి నెల్లూరులోనూ దాహార్తుల గొంతు తడుపుతూంది. తొలి పెప్సి బాటిల్‌ను విడుదల చేసేందుకు కస్తూరిబా కళాక్షేత్రంలో కళ్ళు తిరిగేంతటి సభ పెట్టారు. పానీయం సంగతేమో కాని, ఆ అలంకరణ మాత్రం అబ్బా అన్పించింది.

ఎక్సైజ్ కమీషనర్ శ్రీ టి. పాండురంగం, స్పెషల్ ఐ. జి. పి. శ్రీ ఆర్. కె. రాగం, కలెక్టర్ శ్రీ కె. రాజు తొలిసీసాలు విడుదలచేశారు. జిల్లాజడ్జి శ్రీ వీరరాఘవరావు ప్రత్యేకాహ్వానితుడు. శ్రీ రంగనాథ బెవరేజస్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎ. వీరేంద్ర అందరిచేతా పెప్సిని త్రాగించారు.

కామన్ పరీక్షలు

ప్రైవేటుగా చదివే 6, 8, 9 తరగతుల విద్యార్థులు జనవరి 31 తేదిలోగా పరీక్ష ఫీజు కట్టాలి. అప్లికేషన్ ఫారం విధిగా ఫిబ్రవరి 15 తేది లోగా దరఖాస్తు చేయాలని కామన్ ఎగ్జామినేషన్ బోర్డు కార్యదర్శి శ్రీ వి. రాధాకృష్ణారెడ్డి తెలియజేస్తున్నారు.

నీటిమట్టం

సోమశిల (8 తేది)	38.0 టి.ఎం.సి.
.. క్రిందకు విడుదల	477 క్యూ.
కనిగిరి రిజర్వాయరు	20.6 అ.
సర్వేపల్లి ..	9.4 అ.
నెల్లూరు చెరువు	16.0 అ.

నెల్లూరు బజారు

మొలగొలుకు 9872 (పుట్టి)	3200.00
.. 9874	3300.00
ఐ. ఆర్. 20	3100.00
సున్నాలు	3000.00
మొలగొలుకు బియ్యం (70 కి.)	825.00



ఎస్. దానియేలు
(R M S - Nellore)
కొండాయపాలెం - నెల్లూరు-4

ప్రథమ వర్ధంతి

నా భర్త

నాయుడు దానియేలుగారు

స్వర్గస్థులై 8-12-90 తేదికి సంవత్సరం గడిచింది. వారి స్మృతులు సదామమ్ము వెన్నంటి వుంటాయి. వారి ఆత్మశాంతికి భగవంతుని ప్రార్థిస్తూ

భార్య: లీలావతి, కుమారుడు: అశోక్ కుమార్, కుమార్తెలు: మంజుల, అపర్ణ, తల్లి: అచ్చమ్మ తమ్ముడు: నాయుడు వెంకటేశ్వర్లు. -మరియు కుటుంబసభ్యులు



ఆం. ప్ర. కమర్షియల్ టాక్సెస్ నెల్లూరు డివిజన్ ఎన్. జి. ఓ. ల సంఘం నూతన కార్యవర్గ అధ్యక్షుడు ఎన్. వై. బాబు, ఇతర సభ్యులు

జనవాణి

(3వ పేజీ తరువాయి)

నిర్వహిస్తూనే సాహిత్యరచన గావించిన ఆమె జీవిత చరిత్రను రమ్యంగా వివరించారు.

వివిధ రంగాలలో ప్రసిద్ధులైన వారిని గురించి తర్వాత తరానికి తెలియడంలేదు. ఇటువంటి వ్యాసాలద్వారా ఆ పాత తరం వారిని గురించి తెల్సుకునే అవకాశం కల్పించడం ముదావహం.

నెల్లూరు -యేటూరు రామానుజస్వామి

సుబ్బరామరెడ్డి 'సూర్య' కోటిన్నర దాటుతూంది!

నిర్మాతపు సుబ్బరామిరెడ్డి చిత్రం "సూర్య" ఇంతవరకు 60 శాతం పూర్తయింది. డిసెంబర్ 1 నుంచి 10 వరకు పలు సన్నివేశాలు చిత్రీకరిస్తారు. భారీ చిత్రమవటంవల్ల నిర్మాణ వ్యయం కోటిన్నర రూపాయలు దాటుతుందని అంటారు. నైజాం, సీడెడ్ ప్రాంతాలతప్ప ఆంధ్రలో ఇంతవరకు ఏ ఏరియా అమ్మలేదు. ఆ అమ్మకం గురించి చిత్రం 90 శాతం పూర్తయ్యాకే నిర్ణయిస్తారట. ఏ కానుగోలు దారునిమీదా ఆధారపడకుండా చిత్రాన్ని పూర్తిచేసేస్తోంది సుబ్బరామిరెడ్డికి వుంది. మార్చిలో ఈ చిత్రాన్ని విడుదలచేశాక చిరంజీవి హీరోగా "స్టేట్ హీరో" అనే చిత్రాన్ని నిర్మిస్తారట.

"బావాబావా పన్నీరు"

నేతిబీరకాయలో నెయ్యి ఎలా వుండదో హాస్యరత్న జంధ్యాల చిత్రంలో హాస్యమూ వుండదు. ఐతే "బావా బావా పన్నీరు" చిత్రంలో హాస్యం ఎక్కువగానే వుంటుంది. కారణం, అది హాస్యబ్రహ్మ స్వర్గీయ భమిడిపాటి కామేశ్వర రావు విరచిత "పెళ్ళి ట్రెయినింగ్" నాటకం ఆధారంగాతయారవుతోందిగనుక. ఇందులో నరేష్ సరసన నృత్య దర్శకుడు శ్రీనివాస్ కూతురు రూపశ్రీ నాయికగా పరిచయం గావింపబడుతోంది. బ్రహ్మానందం, కోట శ్రీనివాసరావు, రాళ్ళపల్లి, బ్రహ్మానందం, ధర్మవరపు సుబ్రహ్మణ్యం, శ్రీలక్ష్మి, ఇతర పాత్రధారులు ★

సినిమా షూటింగులకు పిలవడం లేదని మంత్రుల ఆరాటం!

తమ కొత్త చిత్రం ప్రారంభోత్సవానికి తొలిక్లాప్ కొట్టడానికో, కెమెరా స్విచ్ ఆన్ చేయడానికో రమ్మని ఆహ్వానించే కవురం పెట్టే వాలు-రెక్కలు కట్టుకునివచ్చి వాలుతున్నారు రాజకీయ నాయకులు. ఇటీవల కృష్ణ తీసిన "నా ఇల్లే నా స్వర్గం" చిత్ర ప్రారంభోత్సవానికి జలగం వెంగళరావు, నాదెండ్ల భాస్కరరావు, జలగం ప్రసాద రావు ప్రభృతి రాజకీయవేత్తలు రావడం విశేషం. "మమ్మల్ని ప్రారంభోత్సవానికి పిల్వలేమిటో!" అని ఇటీవల కొందరు మంత్రులు కూడా నిర్మాతలను అడుగుతున్నారట. మొత్తంమీద సినిమా గ్లామర్ అంతటిది!

"నా ఇల్లే నా స్వర్గం" చిత్రంలో కృష్ణ, రమేష్‌బాబు, దివ్యభారతి, రూపా గంగూలి, కోట శ్రీనివాసరావు, బ్రహ్మానందం, శ్రీలక్ష్మి నటిస్తున్నారు.

> **అర్చనలోకూడా ఎం.పి. అనేది చేర్చాలా?**
>
> జమున తరచు ఆలయాలకు వెళుతున్నప్పుడు అక్కడి పూజారులు ఆమెను గుర్తుపట్టి, "మీ పేరున అర్చన చేయించమంటారామ్మా?" అని అడిగితే, "జమున ఎం.పి."- అని అర్చన చేయించండి అని అంటున్నదట. ఎంత స్వాతిశయమో చూడండి!



హృదయాంజలిలో సంజయ్‌మిత్ర, గిరిజ

మద్రాసు సినిమా వార్తలు

మేనకాగాంధిగా విజయశాంతి

"కర్తవ్యం" చిత్రంలో సంచలనం సృష్టించిన పోలీస్ ఆఫీసర్ కిరణ్‌బేడి విధి నిర్వహణకు సంబంధించిన సంఘటనల ఆధారంగా విజయశాంతి నటించిన విషయం అందరికీ తెలిసిందే. గతమరుసటి చిత్రం "ఆశయం" లో ఆమె మేనకాగాంధీ కుటుంబ రాజకీయ సంఘటనల ఆధారంగా రూపొందేచిత్రంలో నటిస్తుందట. మొత్తంమీద ఈమె, నిర్మాత ఎ.ఎం. రత్నంపుంచి స్టాండ్ లు వేస్తున్నారు.

చలనచిత్ర పరిశ్రమాభివృద్ధి ఛైర్మన్‌గా ఎం. ఎస్. రెడ్డి

నెల్లూరీయుడు, నిర్మాత, సహజకవి, నటుడు మల్లెమాల సుందరరామిరెడ్డి రాష్ట్ర చలనచిత్ర పరిశ్రమాభివృద్ధి ఛైర్మన్‌గా నవంబర్ 30 నుంచి సత్కారాలుతలు స్వీకరించినందుకు తెలుగు చిత్రపరిశ్రమలోని వారంతా హర్షించారు. నేడు తెలుగు చిత్రపరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలేమిటో, వాటికి పరిష్కార మార్గాలేమిటో ఎం. ఎస్. రెడ్డికి బాగాతెలుసు. తెలుగు చిత్రనిర్మాతల మండలి అధ్యక్షుడుగా, దక్షిణభారత చలనచిత్ర వాణిజ్యమండలి అధ్యక్షుడుగా, రాష్ట్ర ఫిలిం ఛేంబర్ ఆఫ్ కామర్స్ కోశాధికారిగా, హైదరాబాద్ ఫిలిం నగర్ కో ఆపరేటివ్ హౌసింగ్ కాలనీ, కళాసాగర్, శ్రీ కనకదుర్గా హయ్యర్ సెకండరీ స్కూల్, న్యూఢిల్లీలోని తెలుగు సాహితీ సంస్థ వగైరాలకు అధ్యక్షుడుగా ఎనలేని సేవచేస్తున్న ఎం. ఎస్. రెడ్డి ఇప్పుడు కొత్తపదవి స్వీకరిస్తూన్న సందర్భంలో "జమీన్ రైతు" అభినందిస్తోంది.

మూలిగే నక్కమీద తాటికాయ

సినిమాలుతీసే ధనార్జనకేసే విషయానికి క్రమక్రమంగా కాలం చెల్లుతున్నట్టుంది. అందుకే కొందరు నిర్మాతలు తమ డబ్బుతో చిత్రాలు తీయకుండా ఇతరుల

—తరువాత 9 వ పేజీలో

చౌకబారు జానపద జిమ్మిక్కుల చచ్చుచిత్రం

సాహస పుత్రుడు

ఇటీవలం కృష్ణ దర్శకత్వంలో విడుదలైన "నాగాస్త్రం" చిత్రంలో ఒక జానపద సన్నివేశం గుప్పించబడింది. పవిత్రుడు, సాహసవంతుడైన మానవుడు ప్రయత్నిస్తే ఒక రహస్య ప్రదేశంలో దాచబడిన శక్తివంతమైన నాగమణిని సంపాదించగలడు. ఈ ఉత్తమ గుణాలు కలిగినవాడు ఆ చిత్రంలోని హీరోకావటం, అతను నాగమణిని శోధించి సాధించటం జరుగుతుంది. అలాగే ఈ "సాహస పుత్రుడు" చిత్రంలోనూ ఒక జానపద జిమ్మిక్కు చొప్పించబడింది. ఒక నూతిలో ఒక పెనుభూతం వుంటుంది. ఆ భూతాన్ని నూతిలోనుంచి వెలుపలికి తియ్యాలనుకుంటాడు విలన్ సర్వేశ్వరరావు. ఆ నూతిలోకి విలన్ ఎంతమందిని దించాడోగాని ఆ భూతం ఎవ్వరికీ కనపడదు. మంచి ప్రవర్తనగల వ్యక్తి మంత్రం జపిస్తే, ఆ భూతం నూతినుంచి బైటకు వస్తుందట. ఆ సుగుణసంపన్నుడు ఈ చిత్రంలోని హీరో ప్రదీప్ (సుమన్) అవుతాడు. అంతే, ప్రదీప్‌ని ఆ నూతిలోకి తొయ్యటం, అతనికి ఆ భూతంతాలూకు మంత్రంవున్న రాగిరేకుదొరకడం, ఆ మంత్రాన్ని అతను చదవటం, ఆ భూతం పర్వతాకారంలో దర్శనమివ్వటం జరుగుతుంది. దానితో హీరో ప్రదీప్ సాహస పుత్రుడైపోతాడు.

ఇదీ ఈనాటి తెలుగు చిత్రాల దౌర్భాగ్యపు ధోరణి. ఒకరినిచూసి ఒకరు గొర్రెదాటుగా నానారకాల వికారాల కాలంతో, అభూతకల్పనలతో చిత్రాలు నిర్మిస్తున్నారు. స్వంతబుద్ధి, సృజనాత్మకత, సహజత్వము అనేవాటిని తుంగల్లో తొక్కేస్తున్నారు. భూతాలు, ప్రేతాలు అంటూ జానపదాల్ని, కోటలు కోటాలు కత్తులు

చిత్ర సమీక్ష

గ్రిద్దలూరు గోపాలరావు

అంటూ పౌరాణికాల్ని, పాములు కోతులు ఏనుగులు వగైరా జంతుజాలాన్ని ప్రవేశపెట్టి వాటితో వినోదంసృష్టించాలని ప్రాకులాడుతున్నారు. ఇదంతా అర్థం పర్థంలేని వినోదంగా తయారవుతూంది. సాంఘిక చిత్రాలకు వీటిని జోడించటంతో సాంఘిక ప్రయోజనమే దెబ్బతింటూంది. అసలే నిరర్థకమైన ఫైటింగులతో, బ్రేక్‌డాన్సులతో విసుగెత్తిపోతున్న ప్రేక్షకులకు ఈ జానపద పౌరాణిక సన్నివేశాలను సాంఘికచిత్రాలకు జోడించడంతో మరింత మొహం మొత్తినట్టుగా వుంది. ప్రేక్షకుల ఇప్పటికైనా కలదెబ్బసుకొని తెలుగుచిత్ర నిర్మాతల పిచ్చిధోరణితో ఆంధ్రదేశం మీదికి ఉప్పెనలా ప్రవహింపజేసే చెత్తచెదారానికి అడ్డుకట్ట వేయకపోతే తెలుగు సినిమాకళ సర్వనాశనమైపోతుంది.

ఇక మనసువహించిన ఈ కథను పరిశీలిస్తే అభూతకల్పనంతో కాస్త సాంఘికం కాస్త జానపదం మేళవించిన పాతచింతకాయతొక్కు అని తేలుతుంది. మామూలు తెలుగు సినిమాల్లోలాగే ఇందులోనూ మూసధోరణితో ఒక హీరో, ఒక హీరోయిను, ఒక విలన్ తిష్టవేశాను. కొన్ని తెలుగుసినిమాలలోలాగా ఇందులోనూ హీరో ప్రదీప్ పేదవాడు కావటం పోస్టు గ్రాడ్యుయేటు గోల్డుమెడలిస్టు కావటం జరుగుతుంది. ఇవికాక ఈ హీరోకు సర్వసుగుణసంపన్నుడు సాహసవంతుడు అనే బిరుదులున్నాయి. హీరోయిన్ ప్రియ శ్రీమంతులబిడ్డ. విలన్ సర్వారాయుడు. విడుదలైన రాజా విక్రమార్క చిత్రంలోలాగా హీరోయిన్ను పెంచిన తండ్రి (కోట) ఈమె విలన్‌గారి అన్నకూతురు. అన్న ఆస్తిని అపహరించేందుకు ఈవిలన్ హీరోయిను కన్నుతెరవకముందే ఆమె తల్లిదండ్రులను చంపేస్తాడు. ఆమెను మాత్రం పెంచి పెద్దదయిన తర్వాత ఆస్తి కోసం ఆమెను చంపాలనుకుంటాడు. ఆమెను కూడా చిన్నప్పుడే చంపేసే వారసుడుగా అనాడే ఆస్తినంతా స్వాధీనం చేసుకొని వుండొచ్చుగా అనిపిస్తే ఇది పెద్దతప్పే. కాని కథ నడవటం కోసం చిన్నప్పుడే ఆమెను చంపలేదని సరిపుచ్చుకోక తప్పదు. ఇది తెలుగు సినిమాకథగదా! కల్లబొల్లి సంఘటనలకు పుట్టిల్లుగదా!

హీరోయిను హీరోను ప్రేమించటం, ఆమెను విలన్ ఎత్తుకెళ్ళగటం, హీరో

—తరువాత 9వ పేజీలో

ఆత్మకూరు డి. ము. కోర్టులో

O S No 192/89

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ...వాది

Vs

1) పిసాల పెంచలయ్య వగైరా. -ప్రతివాదులు

To.
పిసాల పెంచలయ్య S/O బుర్రయ్య

పై నంబరుగల వాది పిసాల పెంచలయ్య మీద దావా వేయగా మీకు నోటీసు నిమిత్తం 11.12.1990 కి వాయిదా వేయబడి ఉన్నది. కనుక మీరు ఆరోజు పగలు 10.30 గంటలకు పై కోర్టులో హాజరై మీకుగల ఆక్షేపణ లను తెలుపుకోవలసినది లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

—యస్. మహదేవరెడ్డి,
వాది అడ్వొకేటు

In the Court of the Subordinate Judge; Gudur.

S C. No. 135 of 1987.

State Bank of India, Manubolu, Rep by its Branch Manager.
-Plaintiff.

Vs.

1. Chintala Venkaiah,
2. Bojja Venku Reddy,
3. Mannemala Saraswathamma,
4. Mannemala Niranjan-Reddy,
5. Mannemala Salmohan-Reddy,
6. P. Lalithamma
-Defendants.

SUIT NOTICE

To
D 1. Chintala Venkalah S/o Balaiah, Piduru Village, Manubolu Mandal, Nellore Dist.

Sir,

Whereas the plaintiff filed a suit aginst you for recover of loan amount The same is stands posted to 19 12-90 for your notice before this Honourable Court at 10-30 A M. Failing which the exparte orders will follow against you

N. S. Natarajan,
Advocate for the Plaintiff.

శివారెడ్డి పద్యాలు

కాంగ్రేసు సభకు సమావేశాలు
[illegible]
పెద్ద [illegible]
మందు [illegible]

[illegible]

ఎగువలో [illegible] పార్టీలు,
[illegible]
ఎన్ని [illegible]
ముందు ముందు!

కాంగ్రేసు బద్ధ కష్టాలు [illegible]
వింటున్నదె గుండె [illegible]
గాంధీ పుట్టకుంటె కాంగ్రేసు లేకుంటె
[illegible] దాస్యం సెప్పు ఉన్నదాస్యం!

కవిసమ్మేళనాలు

పెద్ద పెద్ద కవుల [illegible]
సాగనంపుతారు సత్కరించి
దగ్గరున్న కవికి [illegible]
సత్కరించ పట్టుకాల్యగప్పి!

నవ్వుతారు వింటె నాకు సత్కారాలు
అవసరంల, [illegible]
[illegible] చేర్చుకుంటారు
అంతవరకుమేలు ఆదేపదేలు!

గవర్నరు జె. వి. యారు
[illegible] గవర్నరన్నారు
[illegible]
[illegible]

అన్ని పార్టీలోకలె

అన్ని పార్టీలోకలె అందుట్ల తేడాలు
[illegible]
కాంగ్రెసు [illegible]
[illegible]

అయోధ్య

[illegible]
ఎందుకు [illegible]
[illegible]
ముందు వెనుక ఆలోచించు [illegible]!

ఆ అయోధ్య [illegible] ముస్లిమ్ము
[illegible]!
ఎంత కాలమైంది [illegible]
[illegible]!

ఎగతాళి హేళన్లు

కవులు తాము బయట కనిపించడం లేదు
[illegible]!
[illegible] ఎగతాళి హేళన్లు
బయట [illegible]!

జె. కె. రెడ్డి

కీర్తికెని [illegible] కాంగ్రేసువాడివి,
[illegible]!
నీదు త్యాగనిరతి, నీ నీతి నీ నిష్ఠ
[illegible]



'ఆనందనిలయం' [illegible] సభలో [illegible] సత్కరిస్తున్న [illegible] గోవిందరెడ్డి. ప్రక్కన రోటరీ గవర్నర్ జె వి రెడ్డి

[illegible] అనాటి సమావేశంలో మహిళా లెక్చరర్ల [illegible] ప్రదర్శించుకొనే [illegible] పద్యాలు, [illegible] తర్వాత జరిగిన [illegible] క్లబ్ సభలో [illegible] గురించే. [illegible] పోర్ట్ ట్రాన్స్ ప్లాంటేషన్ [illegible] వైద్య ప్రక్రియలు పురాణాల కాలంలోనే ఉన్నాయని [illegible] పసంగానికి, హాలులోని మహిళా లెక్చరర్లు సిగ్గుతో [illegible] పోయారు.

[illegible] గౌరవప్రద మైన హోదాలోవున్న అధికారి, [illegible] ప్రవర్తించడం, ఒక్క లెక్చరర్ కూడా, ఒక్క [illegible] ఈ వెకిలితనాన్ని [illegible] పెట్టేందుకు సాహసించ లేకపోవడం [illegible] సమాజానికి [illegible] అధ్యాపకులు కూడా గంగిరెద్దులలాగా మారి పోతే ఎట్లా?

ఇంత హంగామా [illegible] 'ఆన్ డిస్ప్యూట్' [illegible] అక్కడ [illegible] చూపించి, వాటిని అందుగానే వారందరూ తనను హైదరాబాదులో వ్యక్తి గతంగా కలవాలని [illegible]. ఈ 'వ్యక్తిగత కలయిక' లోని పరమార్థ మేమిటో ఆ పరమశివుడికే ఎరుక

ఒక్క విషయంలో మాత్రం నాకు వెంకటశివయ్యగారిని చూస్తే 'జెలస్' అనిపిస్తున్నది [illegible] ఎదుగని వి. ఆర్ కాలేజీ యాజమాన్యం చేత ఆయన ఎనిమిది వేలవరకు [illegible] అనిపించేది [illegible] గోపాలస్వామి కాలేజివారు మాత్రం [illegible] హోం, దర్శనం పెట్టి, [illegible] సాగనంపేశారు. వారి దగ్గర ఆయన మంత్రం పారినట్లులేదు. అందుకే ఆయన 'గురూ [illegible] పవిత్రమోతాము' అని వ్యంగ్యంగా [illegible]

మొత్తం మీద వెంకటశివయ్యగారు [illegible] కాలం [illegible] చేసి వెళ్ళారు [illegible] ఆయన [illegible] పాలేదు కానీ, చెప్పినట్లల్లా [illegible] యాజమాన్యం [illegible] కాకపోతున్నది. తమలో ఎన్ని [illegible] లేకుండా [illegible] ఉంటారు?

★

సణుగుడు

(4 వ పేజీ తరువాయి)

విలువ తెలియని [illegible] తిట్టాడు [illegible]) చేసేటట్లు. సమకాలీన సమాజంలో నడుస్తున్న చరిత్రను వ్యాఖ్యానించడానికి ప్రయత్నించేవ్వారే. బంగోరె జీవితం అసంపూర్తి చిత్రం మాదిరి ముగిసేతాడు [illegible] పండిత ప్రకాండుడో గ్రంథచౌర్యానికి పాల్పడి వాడని లేదా పండితుడైనవాడని [illegible] విరూపించేందుకు తన అపూర్వమేధాశక్తిని [illegible] గించే బదులు, [illegible] ఎదురుగానే [illegible] పెద్ద మనుషుల [illegible] బంగోరె [illegible]

[illegible]

సింహపురి
(4వ పేజీ తరువాయి)

శ్రీ కె. ఆర్ సూర్యనారాయణ [illegible] మాట్లాడారు.

అర్టిస్టులకు ఆఫర్

అక్షరాస్యతా కార్యక్రమం ప్రచారం కోసం కలెక్టర్ శ్రీ కె రాజు [illegible] పోస్టర్ డిజైనులు రూపొందించ తలపెట్టారు స్టిక్కర్లు, వాల్ పోస్టర్లు, హోర్డింగుల సైజులో ఎవరైనా [illegible] సృజనాత్మక డిజైనులు రూపొందిస్తే. [illegible] శ్రీ రాజు [illegible] ఆర్టిస్టులకు మంచి అఫర్ [illegible] ఉపయోగించుకోండి

★

పంచాంగం

ముహూర్తములు

12 తేది బుధవారం పగలు 11.24 గంటలకు వివాహ, [illegible] గృహారంభములకు కుంభలగ్నము రాత్రి 10.51 గంటలకు వివాహ, గృహప్రవేశము కు సింహలగ్నము శుభముహూర్తములు.

డిసెంబరు తిథులు

మార్గశిర్షమాసము

7 శుక్ర షష్ఠి రా 1.55 గం వ
8 శని సప్తమి రా 12.55 ,,
9 ఆది అష్టమి రా 1.14 ,,
10 సోమ నవమిరా 12.10 ,,
11 మంగళ దశమి రా 12.30 ,,
12 బుధ ఏకాదశి రా 1.30 ,,
13 గురు ద్వాదశి రా 2.50 ,,
14 శుక్ర త్రయోదశి రా 4.40 ,,

-స్వయంపాకుల శ్రీనివాసులు ఎం.ఎ.

మాక్స్‌ముల్లర్

(4 వ పేజీ తరువాత)

ప్రకారం దాదాపు 18000 పైగా వివిధ భాషా గ్రంథాలు ఆయన గ్రంథాలయంలో వుండేవి. తెలుగు లిపిలో వున్న ఉపనిషత్తులు కూడా ఆయనవద్ద వుండేవి. కాని ఆ లిపి తెలియకే అని వాపోయేవారు.

వైదిక కర్మలు, బ్రాహ్మణ గ్రంథాలు వీరి విషయం స్పష్టంగా ఆయనకు తెలుసు. 1894 లో పశ్చిమాదాదు సంస్కృత పండితు లందరు సం ప్రార్థ ప విషయంలో వేదాల ప్రామాణిక ఆక్స్‌ఫర్డ్ ప్రొఫెసరుగా వున్న ముల్లరును సంప్రదించి ఆయన చేసిన నిర్ధారణను ఆమోదించారు.

సంస్కృతభాషా విజ్ఞానం అధికారులకు పాలితులభాషా విజ్ఞానాన్ని అర్థం చేసుకోవడంలో సహాయపడుతుందని బ్రిటిష్ గవర్నమెంటుకు సలహా ఇచ్చారు. దాను 1854 సంవత్సరంలో ఐ సి ఎస్ పరీక్షకు పరీక్షకుడుగా వున్నారు. ఆ పరీక్షా సంస్కరణల్లో ప్రాచ్య భాషలకు వున్న వెయ్యి మార్కుల్లో 800 మార్కులు సంస్కృతానికీ, 200 మార్కులు ఇతర భాషలకూ వుండాలని నిర్ణయించారు ముల్లరు.

తనకు మాతృదేశంలో (జర్మనీ) "ప్లూ ర్ మెరిట్ ఆఫ్ లిటరేచర్" గౌరవం కలిగింది (1874). ఏడవయేట ప్రాయంలోనే ఫ్రెంచి భాషలో తెలుగుభాషా వ్యాకరణం వ్రాసి ప్రతిష్ఠాకరమైన "ప్రిక్స్‌వాల్నీ" అవార్డు లభించింది (1849). ఫ్రాన్స్, ఇటలీ, బవేరియా దేశాలు తమ దేశపు ఉత్తమ బిరుదులిచ్చాయి. అయినా నిరాడంబరత్వం, వినయం ఆయనకు పరమభూషణాలుగా వుండేవి. ఆయనను స్తుతిస్తూ భారతీయ పండితులెందరో శ్లోకాలు వ్రాశారు. ఆంతరంగికంగా తనదేశంలో ఎవరూ రాయలేదని, తాము కేవలమూ పరిశోధనవల్ల సంస్కృత భాషాతత్వం తెలుసుకొనే భాగ్యమే తనకు ప్రాప్తించిందన్నారు. కానేమితర్కవైనవారు కాదు; ఒకవిందులో పండితుల కోరికమీద వైదిక ఛందస్సులో 'మక్ష్మమూలాన్ని' వ్రాసినవాడు.

బాలగంగాధర తిలక్ వంటి సంస్కృత పండితుణ్ణి జైలులో బంధించడం, ఆయనను తన వైదిక (గీత) చదవను అనుమతించకపోవడం ఎంతోవిచారకరం" అంటూ ఆయనవిడుదలకు నాటి వైస్రాయి "సర్ జాన్ లబక్" కు (11-2-1899) లేఖ వ్రాశాడాయన.

రామస్వామి పరమహంస, రాజారామ మోహనరాయ్‌ మొదలైన వంటి భారతీయ ప్రముఖులగురించి వ్రాశారు. ఠాగూరు ఆక్స్‌ఫర్డ్‌లో ముల్లరును దర్శించిన వివేకానందుడు 'ఒక ఋషిదుర్శించి యున్నాను' అని హర్షాన్ని వ్యక్తపరిచారు.

తనజీవితంలో ఏ రోజూ వృథాగా గడపని దాతవ్యాలకు వినియోగించారు. అతిపాతూన్యులు (స్ట్రైలుపోస్టర్) అడిగిన సొంతఖర్చుతో తన పరిశోధనలు వ్రాయించారు. ఎందరో విద్యార్థులకు తన ఇంట ఆశ్రయమిచ్చారు. 'ఫ్రైడే బర్గ్' లో తన ఉపన్యాసాల పారితోషికాన్ని సంస్కృత భాషాభివృద్ధికి అర్పించారు. ఆ యూనివర్సిటీకే ఇచ్చారు. పూర్తి వినియోగ దశలో ఒక యూనివర్సిటీ చేసిన సన్మానాన్ని మానుకొన్నారు. పాలకులకు బహుమానం సమర్పించారు. ఎన్ని బాధ్యతలు ఉన్నా తల్లికి ఎంతో సేవచేశాడు. తన లేఖలతో వేదాంతోపదేశం చేశాడు. సరస్వతి ఉపాసనలో పడిపోయి తల్లి ఎన్నోమార్లు చేసు కోగా తనకు తన 88 వ యేట వివాహం చేసుకున్నాడు. ఆ సాధ్వి పేరు జార్జియానా. ఆ మాన్యమూర్తి 'ఆదిల్ హెర్'. తండ్రి తన 4 వ ఏట మరణించినవాడు గ్రీకుపండితుడు, కవి "విల్‌హెల్మ్".

అర్థశాస్త్రాలు, సముద్రజంతువులు, తులనాత్మక తత్వశాస్త్రాలు, భాషాశాస్త్ర లారతమ్య పరిశీలన ఈ నిరంతర పరిశోధ కుడి అభిమాన విషయాలు.

విద్యాభ్యాసదశలో 'దేశ్కొ' (జర్మనీ) ఉపరాష్ట్రపతి వార్షికసమావేశం, ప్రోత్సాహం లభించాయి. విద్యాభ్యాసం ఫ్రాన్స్‌లో, ఉద్యోగం ఇంగ్లండులో జరిగాయి. పశ్చిమ ప్రఖ్యాత పండితుడయ్యాడు. ఋగ్వేదం సమగ్రంగా 6 సంపుటాలు ముద్రించ దానికి విజయనగరం మహారాజా శ్రీ ఆనందగజపతి ముందుకువచ్చారు. 4 వేల పౌండ్లిచ్చారు (1897). ఆంధ్రదేశంలో ఆయనకు చాలామంది పండిత మిత్రులు. వారిలో మన వెంకటగిరీయుడు అనూరి రంగనాథాచారి (మైసూరు ఉడిపిదు)ఒకరు. ఋగ్వేద సంపుటాలు రెండు బహుమానంగాపొంది దివ్యమైన శ్లోకాలతో తన ఆనందానుభూతిని సమాధానంగా ప్రకటించిన పండితుడాయన (1898)

విద్యాప్రమాణాలు పెంపొందవలసిన

ఈ కాలంలో ముల్లరు జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయం.

(జననం: 6-12-1823, నిర్యాణం: 27-10-1900).

★

గ్రంథసమీక్ష

(4వ పేజీ తరువాత)

లేక ఈ సుఖశాంతులు కలుగుచున్నవి కొందరికి మాత్రమే అని చెప్పవచ్చును. సుఖశాంతులు పొందవలెనంటే చేయవలసిన దేమి? ఈ విషయమునుగురించిన ప్రశ్నలు, వాటికి జవాబులు ఈ గ్రంథమున గలవు.

నేను ఎవడను? ఈ విషయమును తెలిసి కొనిన వానికి సుఖశాంతులు కలుగుతాయి. ఈ విషయము విచారణమూలంగా ప్రాప్తిస్తుంది. తలంపుకలిగినతోడనే, ఆ తలంపు ఎవరికి కలిగినదని ప్రశ్నించుకొంటే 'నా' కని తోస్తుంది నేనెవడను అని ప్రశ్నించు కొంటే మనస్సు తానుపుట్టినచోటుకు మరలి వస్తుంది వచ్చిన తలంపు అణగిపోతుంది. ఈ విధంగా అభ్యసించిన మనస్సు తన జన్మస్థానంలో నిలిచి వుంటుంది. ఇట్టి మనస్సును బయటికి పోనివ్వక హృదయమున నిలుపుకొనుటకే, 'అహంముఖము' లేక 'అంతర్ముఖము' అని పేరు. మనస్సు హృదయమున నిలిచిన తలపులన్నిటికి మూలమైన 'నేను' అనే తలంపుపోయి, ఎప్పుడువుండు తాను మాత్రము ప్రకాశిస్తుంది.

విషయ వాసనలు ఉదయించినప్పుడు 'నేను ఎవరను' అనే విచారణ చేసి, అవి పుట్టేటప్పుడనే దానిని నశింపచేయాలి.

మనశరీరంలో ఎదురొమ్ముకుకుడివైపున ఆత్మస్థానమైన ఆధ్యాత్మిక హృదయం వున్నదని, ఆత్మ "అహం - అహం" (నేను-నేను) అంటూ నిరంతరము స్పందిస్తోందని శ్రీ రమణ భగవాన్ పలికారు. ఈ హృదయమే శక్తికి స్థానం

-వాకాటి పెంచలురెడ్డి

శ్రీ లలితా స్తోత్ర మంజరి

ప్రాప్తి స్థానం: పురాణపంత రాధాకృష్ణమూర్తి; 29-6-13 డి (జయశ్రీ టాకీసు కుడివైపుసందు) రాజమండ్రి. వెల: రూ10-00లు.

ప్రస్తుతం విశ్వవ్యాపంగా ఏర్పడిన అల్లకల్లోలం, సంఘర్షణ, అశాంతుల నుంచి మానవ సమాజాన్ని సంరక్షించుటకై, పరమేశ్వరీ చరణారవింద సేవ యొక్కటియే పరమావధిగాభావించి శంకరాచార్య విరచితమైన 'శ్రీ లలితాస్తోత్రము' అని వర్ణించబడింది. దీనిని ఉపశ్రీగాయనోపదరులుపురాణపంద రాధాకృష్ణమూర్తిగారు చూడ ముచ్చటైన గెటప్‌తో అందమైన అక్షరాలతో, అందరూ పారాయణ చేయదగినరీతిలో ప్రచురించారు. ఇందు రాజరాజేశ్వరీ పూజావిధానము. శ్రీగణేశప్రారంభం, లలితాత్రిశతీ స్తోత్రరత్నం శ్రీ దేవీ ఖడ్గమాలాస్తోత్రరత్నం శ్యామలాదండకం. బాలాస్తుతి. అంబాష్టకం. మంత్రమాతృకాపుష్ప మాలా. భవానీస్తోత్రం కనకధారాస్తోత్రం. శ్రీ శివస్తోత్రం, దేవ్యపరాధస్తోత్రం మొ॥ అనువది గలవు మంత్రమాతృకా పుష్ప మాలకు భావార్థము తెలుగులో వ్రాయబడినది స్తోత్రములన్నీ సంస్కృతశ్లోకాలలో నున్నను, వాటి భావార్థము పాఠకులకు తెలియుటకై గ్రంథ పఠితలకు చక్కగా వ్రాసియున్నారు.

-మరళి నరసింహం

చిత్రసమీక్ష

(7వ పేజీ తరువాత)

లేతగా నీరసంగా వుండడం విదారక హీరోయిన్ను చేపట్టటం షరా మామూలుగా ఇందులోనూ జరిగిపోతుంది

డాక్టర్ చెక్కిళ్లమీద అక్షరం గతంలా ఉన్న పేరుతో హీరో తండ్రిలో (గొల్లపూడి) మాటలు, హీరో చెల్లెలు కట్టడానికి గురికావటం ఇలా ఎన్నో చిత్రాల్లో చూసిన పాత విషయాలే మా ప్రచ్ఛన్నాయి అదుపు తప్పుకున్న కథాంశాలతో అతుకుల బొంతలా వుంది చిత్రం.

చిత్రం సగంవరకు సాంప్రదాయకంగా మామూలుగా నడిచింది. ఇంతవరకు సత్యానంద్ మాటలు, రవిరాజా పినిశెట్టి దర్శకత్వం కాస్త మెరుగ్గానే కనిపించాయి. మిగతా సగంలో మాతిలోంచి వెలికితీసిన భూతాన్ని ప్రవేశపెట్టటంతో చిత్రం మొత్తం ఆ భూతంచేతిలో నాశనమైంది. హీరో ప్రాముఖ్యత తగ్గిపోయింది. భూత ప్రమేయం ఎక్కువైపోయింది. ఆ భూతం ప్రదర్శించిన సాహసకృత్యాలద్వారా వినోదంకోసం తమాషాలు సృష్టించారు. అవి ముఖం మొత్తినట్లుగా వున్నాయి. ఎందుచేతనంటే ఆ భూతం కల్పించినవన్నీ కేవలం కల్పనలు కాబట్టి.

హీరోప్రదీప్‌గా సుమన్ వైట్లు, దాన్ని బంధించాడు అంతకంటే అతనికి వేరే అవకాశం లేదు ఈ పాత్రలో. రజని హీరోయిన్‌గా ఆటపాటలతోసరిపెట్టుకుంది. హీరో మిత్రుడుగా శివాజీరాజా మంచి హాస్యం అందించాడు. గొల్లపూడి, కోట శ్రీనివాసరావులు మామూలుగావున్నారు. భూతంగా స్థూలకాయుడైన హిందీ నటుడు అంజాద్‌ఖాన్ ఆ పాత్రకు పరిపూర్ణతనిచ్చాడు. రాజ్-కోటి కొన్ని పాటలకు శ్రావ్యమైన బాణీలు కూర్చారు. లోక్‌సింగ్ కెమెరా ఒక మోస్తరుగా వుంది. ★

సినిమా

(7 వ పేజీ తరువాత)

డబ్బుతో తీస్తూ వర్కింగ్ పార్ట్‌నర్‌గా తమవాటా కొంత తీసుకుంటున్నాడు. చిత్రనిర్మాణ వ్యయం పెరగడంలో వీరి వంతుకూడా వుంది. ఆ యిదు కారం ఆదనపు పన్ను మూలంగా చిత్రనిర్మాణ వ్యయం ఎక్కువైనా మనరాష్ట్రంలోనే చిత్రాలు తీయడం తప్పనిసరి అవుతోంది. సిద్ధంగావున్న ప్రింట్లకు కొనుగోలుదారులు పూర్తి డబ్బివ్వ తీసుకెళ్ళతంలేను ముందు కొంత చెల్లించి, ఆ తర్వాత తీసుకెళ్లి మిగతా బేలన్స్ ఇవ్వాకుంటారు. చిత్రం బాగా ఆడకపోతే ఆ బేలన్స్ రాదు. చిత్రం బాగా ఆడినాకూడా బేలన్స్ పంపని కొనుగోలుదారులు లేకపోలేదు ఇవికాక వీడియో పార్లర్స్‌లో కొనన అలేని సినిమా కాసెట్స్ ప్రదర్శించటం, అందువల్ల చిత్ర ప్రదర్శనలు, టిక్కెట్లు ఎందన్నాలను ఆకర్షించడం దుర్లభమైపోతుంది. ఈ టెన నగరంలో డిసెంబర్ 16 నుండి 'షాలిమార్' కేబుల్ టి వి. ద్వారా చలనచిత్రాల ప్రదర్శన ప్రారంభించనుంది 80 కిలో మీటర్లు ఒక ... 100 ... చానల్స్ ... ... రోజుకు ... ... 600 రూపాయలు చెల్లిస్తే ... 75 ... ... వెళ్లిపోలు ... ... వెళ్ళి ... చూస్తారు. ★

In the court of the Subordinate Judge Madanapalle

O. P. No. 6 of 1990

Sri Guthikonda Jayarama chandra —Petitioner

Smt. Guthikonda Audinarayanamma —Respondents

Notice to the Respondent Smt. Guthikonda Audi-narayanamma wife of Guthikonda Jayarama-chandra, Kalavavandla-palle H/o Devalcheruvu village, Molakala cheruvu Revenue Mandal Chittoor Dist. (A.P.)

Please take notice that the above O. P. is posted to 17-12-1990 for your appearance You are hereby informed that you should appear either in person or through advocate before the Subordinate Judge, Madanapalle at 10-00 A M If you fail to appear before the court the matter will be decided exparte

S. Hasanalishah,
P. Abdul Khayyum Khan,
E. Rajagopala Naidu
V. S. Nazeer Ahmed Thahir,
Advocates, Madanapalle

కాంగ్రెస్ పార్టీ

(మొదటి పేజీ తరువాయి)

...కు ప్రసిద్ధమైన అధిష్టాన వర్గానికి ఫిర్యాదు చేశారట.

ఆ ప్లానుతోనే సొంత ముఖ్యమంత్రి నియోజకవర్గంలో అసమ్మతి యున్నారని, అసమ్మతి కార్యకలాపాలకు నెల్లూరు జిల్లా నాయకులు వహిస్తున్నారని, నెల్లూరు జిల్లా నగరానికి చెందిన మంత్రులలో చెన్నారెడ్డికి కూడా దగ్గర వారని అనుకునే ఎమ్మెల్యే శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి తీవ్రమైన ఆరోపణ చేశారు, ఈ రకమైన ఆరోపణల్లో 'నిజా' ఎంత వుందో పక్కన పెడితే, అధికార పక్ష సభ్యులు ముఖ్యమంత్రిపై ఇలాంటి ఆరోపణలు చేయడం పార్టీలో పరిస్థితి ఏ రకంగా మారిందో అర్థం చేసుకోవచ్చు.

పరిశోధనగా పోయిన వారం 28 మంది అసమ్మతి ఎమ్మెల్యేలు విశేషముల సమావేశంలో చెన్నారెడ్డిని ఆయన కొడుకు కుమారుడిని మయ్యలట్టారు. పార్టీలో 28 మంది ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేసినంత మాత్రాన కాంగ్రెసు మునిగిపోతుందని చెన్నారెడ్డి సరిపెట్టుకోవడం ఆయన అంతహీనతను సూచిస్తోంది.

ఈ నెల రెండవ తేదీన డాక్టర్ వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి ఇంటిలో 16 మంది 'సీమ' ఎమ్మెల్యేలు సమావేశమై ఈనెల 10 వ తేదీలోగా సీమ సమస్యల్ని పరిష్కరించకపోతే నిరవధిక నిరాహారదీక్షకు పూనుకోవల్సివస్తుందని అల్టిమేటమ్ ఇచ్చారు, ఈ నెలాఖరులోగా చెన్నారెడ్డి పదవినుంచి తప్పుకోకపోతే సామూహిక రాజీనామాలు చేస్తామని ఆల్టిమేటమ్ కూడా జారీ చేశారట. కానీ దీనిపై ఇంకా ఒక నిర్ణయానికి వచ్చినట్లు లేదు.

'హస్తమన్న' నివేదిక

రాష్ట్ర వ్యవహారాల పార్టీ రెండవ వ్యక్తిగా నిర్వహిస్తున్న పి సి సి అధ్యక్షుడు శ్రీ హనుమంతరావు ఎన్నికలకు వెళ్ళినా పార్టీలో వివాదాలు, చెన్నా వ్యక్తిగత వివాదాలు ఎదుర్కొంటున్నాయి. ముఖ్యంగా మాఫియాల రద్దు, ఆరెంజర్ల వ్యవస్థ రద్దువల్ల పరిణామాలైతే రీతి కార్యకర్తలు దూరమవుతున్నారు అనే విషయాన్ని ఆయన ప్రతికంటే చెప్పడం దానిపై చెన్నారెడ్డి ఆగ్రహించి అధిష్టానవర్గానికి ఫిర్యాదు చేయడం జరిగిందట తన యాత్రలో వెల్లడైన చెన్నా వ్యతిరేకతను ఒక నివేదికలో పొందుపరచి రాజీవ్ గాంధీకి నివేదించాలని పి సి సి అధ్యక్షుడు నిర్ణయించారు దీంతో ముఖ్యమంత్రికీ, పి. సి సి అధ్యక్షునికి మధ్య వున్న మాటల పోరు సంబంధం కూడా చెడింది.

సాంవత్సరీకం కాదు బ్లాక్ డే

డాక్టర్ చెన్నారెడ్డి నాయకత్వంలో ఏడాది పాలనలో జరిగిన 'మంచి' కార్యాలను స్మరించుకుంటూ ఈ నెల 3 నుండి 7 వ తేదీ వరకు ఉత్సవాలు జరపాలని చెన్నారెడ్డి నిర్ణయించారు అయితే సొంత పార్టీలోనే ఈ ఉత్సవాలపట్ల పెదవి విరుపులు ప్రారంభమయ్యాయి. గత పది సంవత్సరాల పాలనలో ఎన్నడూ జరుగని "పోంగడమ్మ" ఉత్సవాలు నిర్వహించడం చెదని అసమ్మతీయులంటున్నారు. ఇలా ప్రజా ప్రతిపక్ష తెలుగుదేశం ఏడాది చెన్నా పాలన ముగిసిన సందర్భంగా 'బ్లాక్ డే' (దుర్దినం) జరుపుతోంది. చెన్నా ఏడాది పాలనలో ఏది మంచో ఏది చెడో ఇప్పటికే ప్రజలు అర్థం చేసుకున్నారన్న సంగతి అందరికీ తెలిసిందే. దీనికోసం 'సంబరాలు', 'బ్లాక్ డే' లు నిర్వహించాల్సిన అవసరం లేదేమో. ★

గూడూరు వార్తలు

(3 వ పేజీ తరువాయి)

వర్తక పెద్దమని కరస్పాండెంట్ డాక్టర్ సి ఆర్ రెడ్డి తెలియజేశారు.

హెడ్మాష్టర్ సస్పెన్షన్

మొన్న మార్చిలో జరిగిన పదవ తరగతి పరీక్ష సర్టిఫికెట్లు పోగొట్టినందుకు, గూడూరు టి ఎస్ ఆర్ హైస్కూలు ఇన్ ఛార్జి హెడ్మాష్టర్ శ్రీ టి ఎస్. హరి ప్రసాదరావు, ఉద్యోగి శ్రీ పి. వి. నాగేంద్రబాబులను డి ఇ ఒ సస్పెండ్ చేశారు. ఈ మార్కుల లిస్టు గల్లంతు విషయమై జమీన్ రైతులో వచ్చిన వార్తకు ప్రతిస్పందించి, విచారణ జరిపిన అనంతరం ఈ చర్య తీసుకున్నారు.

మంచిపేరు తెచ్చుకొంటున్న సైదాపురం ఎస్. ఐ.

సైదాపురం పోలీస్‌స్టేషన్‌కు కొత్తగా వచ్చిన ఎస్ ఐ శ్రీ పి వి రామారావు ఇంతకు ముందు గ్రామాలలో మామూలుగా జరిగే కొట్లాటలు, వ్యసనాలకు సంబంధించిన కేసులలో కొత్త ఎస్. ఐ 'పోలీసులకు ఒక ఒకటి' అనే దారిలో ఈ చెల్లుకు ఇవ్వటానికి వీల్లేకుండా చేసి, ప్రజాస్వామ్యం అవకాశాలపై పోయాయి పైగా దొంగలు, దగ్గుబాటు కోర్టులకు గనులు గింజాయి.

పోలీసుల ఉద్యోగులు తమ డ్యూటీలను ఇట్లా సక్రమంగా నిర్వర్తిస్తే గ్రామాల్లో అశాంతి అనేది ఏర్పడదుకదా! ★

జిల్లావార్తలు

(3 వ పేజీ తరువాయి)

నిజమేనని, అది ఏడాదికి అరువేలం ఇస్తా యంటే ఇదావున్న పేదవాడికిమ్మ తమే అరకు మించిన ఆదాయం వున్నవారు అసైన్‌మెంట్ భూములకు అనర్హులు. ప్రభుత్వ విశేషాలు ఇక్కడ నోటీసు ఇవ్వాలి. ప్రభుత్వభూమిని మార్కెట్టు వాల్యూకి అమ్మవచ్చునట, ఆ భూమి దా పి ఎల్ ఆర్ పర్మిషన్‌తో! పైగా ఆ భూమి ఇతర ప్రజోపయోగకర కార్యక్రమాలకు పనికిరాదని నిర్ణయిస్తేనే అసైన్‌మెంట్ కి వీలౌతుందట.

గ్రంథాలయ వారోత్సవాలు

జిల్లాలో పలుచోట్ల గ్రంథాలయ వారోత్సవాలు జరిగాయి. వాటి ఆలస్యమైపోయిందికాబట్టి ఆ వార్తలు సంక్షిప్తంగా ప్రచురిస్తున్నాము.

కోటలో, ఎలిమెంటరీస్కూలు హెడ్మాష్టర్ శ్రీ జి. లోకేశ్వరం పుస్తక ప్రదర్శన నిర్వహించారు. పలు వ్యక్తులకోటలు, ఆటల పోటీలుకూడా జరిగాయి. చివరిరోజు సభ. ఎస్. ఆర్ ఓ అధ్యక్షత రాగా గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శ్రీ విశ్వనాథరావు, విద్యానగర్ శ్రీ పి.శేఖర్ ఓరియంటల్ కాలేజి ప్రిన్సిపల్ శ్రీ విజయసారథి, జి. ప్ర. ప. హైస్కూలు అసిస్టెంట్ హెడ్మాష్టర్ శ్రీ కె వి. సుబ్బారెడ్డి ఉపన్యాసాలు మాట్లాడారు లైబ్రేరియన్ శ్రీ ఎ. రవీంద్రరావు వందనాలు చెల్లించారు.

* * *

ముత్తుకూరు గ్రంథాలయ వారోత్సవ ముగింపు సభను శ్రీ బాణా వేణుగోపాల రెడ్డి అధ్యక్షించారు. స్వాతంత్ర్య సమర యోధుడు శ్రీ ఈదూరు సుందరరామరెడ్డి రెసిడెన్షియల్ స్కూలు ప్రిన్సిపల్ శ్రీమతి ఎ. శాంతకుమారి, సర్వేపల్లి ఎమ్మెల్యే సి. వి. శేషారెడ్డి, ఉపన్యాసాలు మాట్లాడారు లైబ్రేరియన్ శ్రీ వై రాధాకృష్ణమూర్తి స్వాగతవచనాలు చెప్పారు. ఆటలు, వక్తృత్వ పోటీలలో విజేతలకు బహుమతులు పంచిపెట్టారు.

* * *

వాకిళ్ళ-లైబ్రరీలో గ్రంథాలయవారోత్సవాలకు సర్పంచ్ శ్రీ కె సుబ్బారెడ్డి ముగింపు పల్కారు. శ్రీ వై ఆదిశేష రెడ్డి, పినాకిని గ్రామీణ బ్యాంకు మేనేజర్ శ్రీ జె రమణారెడ్డి, స్కూలు హెడ్మాష్టర్ శ్రీ కె. రామయ్య, శ్రీ కె రమణయ్య ఉపన్యాసకులు మాట్లాడారు లైబ్రేరియన్ శ్రీ బి. సుబ్బారావు వందనాలు చెప్పారు శ్రీ కె రఘురామరెడ్డి లైబ్రరీకి ఒక గోడ గడియారం బహూకరించారు ★

Edited, Printed & Published by N. Dolendra Prasad at the Zamin Ryot Press, Nellore